www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -140 గురువారం 3 సెప్టెంబర్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

## సీఎం రేవంత్ పాలనపై నిప్పులు కక్కిన కెటిఆర్







**ఎటు చూసినా విధ్వంసం, వికృతం**

**జలద్రోహం చేస్తున్న జలగల పాలన**

**అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో**

**భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమిషన్లు**

**వెయ్యిరోజుల్లో 4.50లక్షల కోట్ల అప్పులు**

**కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యిరోజుల పాలనపై బిఆర్ఎస్ ఛార్జ్‌షీట్**

**హైదరాబాద్ సెప్టెంబర్ 2: (ప్రజావినికిడి):**
కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. బుధవారం రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి 1000 రోజుల దగా పాలనపై హరీశ్ రావుతో కలిసి తెలంగాణ భవన్‌లో ఛార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ఎటు చూసినా విధ్వంసం, వికృతం. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన కాదు.. ఇది పీడన. జలద్రోహం చేస్తున్న జలగల పాలన. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో. పేదల భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమిషన్లు తీసుకుంటున్నారు. అభివృద్ధి పనులు చేయకున్నా.. రాష్ట్ర ప్రభుత్వం 4.50లక్షల కోట్ల అప్పులు చేసింది. కాంగ్రెస్ అసమర్థత ప్రొ మ్యాక్స్, అవినీతి అల్ట్రామ్యాక్స్, అరాచకం ఐమ్యాక్స్ అంటూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారుచేసింది. రూ.50వేల కోట్లు రుణమాఫీ చేస్తామని.. రూ.20వేల కోట్లు చేశారు. రుణమాఫీ చేస్తామని.. **మిగతా 2లో...**

# జనసేనకు 'జై కొట్టు'

## జనసేన యువజన విభాగానికి 'జై కొట్టు'గా నామకరణం




**జనసేన యువజన విభాగానికి 'జై కొట్టు'గా నామకరణం**

**పిఠాపురంలో లోగోను ఆవిష్కరించిన మంత్రి నాదెండ్ల మనోహర్**

**ఆడియో సందేశం ద్వారా శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్**

**నిరంకుశ జగన్‌ను ఓడించడంలో జనసేనది కీలకపాత్రన్న నాదెండ్ల**

**పవన్ జన్మదిన వేడుకలతో కలిసి ఘనంగా జరిగిన కార్యక్రమం**



**పిఠాపురం సెప్టెంబర్ 2: (ప్రజావినికిడి):**
ఏపీ డిప్యూటీ సీఎం, జనసేనాని పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ యువజన విభాగాన్ని ఆవిష్కరించారు. జనసేన పార్టీ యువజన విభాగానికి 'జై కొట్టు' అని నామకరణం చేశారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో బుధవారం జరిగిన ఓ భారీ కార్యక్రమంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ యువజన విభాగం లోగోను**మిగతా 2లో...**

## ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు బీజేపీ కీలక బాధ్యతలు

**సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాలకు దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జిగా సత్యకుమార్ యాదవ్ నియామకం**

**మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యక్రమాలు**

**క్షేత్రస్థాయి పర్యవేక్షణ బాధ్యతలను చూడనున్న సత్యకుమార్**



**ఢిల్లీ సెప్టెంబర్ 2: (ప్రజావినికిడి):**
ఏపీ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు బీజేపీ అధిష్ఠానం కీలకమైన ప్రాధాన్యాన్ని అప్పగించింది. ప్రధానమంత్రి మోదీ 25 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవను పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించనున్న**మిగతా 2లో...**

## అయోధ్య రామ మందిరానికి కొత్త సీఈఓ..

**రామ మందిరానికి తొలి సీఈఓగా జీతేంద్ర మిశ్రా ఎంపిక**

**గతంలో ఎయిర్‌ఫోర్స్ వెస్ట్రన్ కమాండ్ చీఫ్‌గా బాధ్యతలు**

**మందిర భద్రతకు శాశ్వత కమిటీ ఏర్పాటు ప్రతిపాదన**

**విరాళాల అక్రమాలపై సిట్ విచారణను సమీక్షించనున్న ట్రస్ట్**



**2లో.**



## ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

**రాజ్‌నాథ్‌సింగ్, రామ్మోహన్‌నాయుడితో భేటీ**

**ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 సమ్మిట్ కు రాజ్‌నాథ్ ను ఆహ్వానించిన రేవంత్**

**డీఆర్‌డీఎల్ ప్రాజెక్టుకు ఉచితంగా భూమి కేటాయించాలని విన్నపం**

**రాష్ట్రంలో విమానాశ్రయాల విస్తరణపై రామ్మోహన్ తో చర్చించిన సీఎం**

**ఢిల్లీ, సెప్టెంబర్ 2:(ప్రజావినికిడి):**
ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో వరుసగా భేటీ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధి, మౌలిక సదుపాయాల **మిగతా 2లో...**

## వెయ్యి రోజుల పాలన ప్రజా రంజకం..

**ఆర్థిక లోటు ఉన్నా సంక్షేమం ఆపలేదు: పొంగులేటి**

**వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**రైతు సంక్షేమానికి రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని వెల్లడి**




**హైదరాబాద్ సెప్టెంబర్ 2:(ప్రజావినికిడి):**
తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తమ ప్రజా పాలనలో సామాన్యుల కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశామని అన్నారు.**మిగతా 2లో...**

## నాపై కాదు.. ముందు రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోండి

**: ఢిల్లీలో కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు!**

**ఢిల్లీలో పార్టీ అధిష్ఠానాన్ని కలిసిన కొండా సురేఖ**

**పార్టీలో బీసీ నేతలను టార్గెట్ చేస్తున్నారని విమర్శ**

**అధిష్ఠానం తనను రాజీనామా చేయాలని కోరలేదని వెల్లడి**

**ఢిల్లీ సెప్టెంబర్ 2:(ప్రజావినికిడి):**
ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ మంత్రి కొండా సురేఖ... సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె... తనపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని పార్టీ పెద్దలను డిమాండ్ చేశారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిగా చేస్తూ చర్యలు తీసుకోవాలనుకోవడం**మిగతా 2లో...**





## పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీరు

**ఏరియల్ వ్యూ ద్వారా పోలవరం ఎడమ కాల్వ పరిశీలన**

**జలహారతి ఇచ్చి నీరు విడుదల చేసిన చంద్రబాబు**

**అనకాపల్లి,, సెప్టెంబర్ 2:(ప్రజావినికిడి):**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం అనకాపల్లి జిల్లాలోని పాయకరావుపేటలో పర్యటించారు. ఏరియల్ వ్యూ ద్వారా పోలవరం ఎడమ కాల్వను పరిశీలించి ఉత్తరాంధ్రకు **మిగతా 2లో...**

# మళ్లీ ఉద్రిక్తతలు



**మరింత ముదురుతున్న యుద్ధ వాతావరణం**

**అమెరికా, ఇరాన్‌ల మధ్య పరస్పర దాడులు**

**పెళ్లి వేడుకపై అమెరికా క్షిపణి దాడి**

**ఐదుగురు మృతి, 50 మందికి గాయాలు**

**ప్రతీకార దాడులకు దిగిన ఇరాన్ సైన్యం**

**ప్రతీకారం తీర్చుకుంటాం..**

**అమెరికాకు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్!**

**టెహ్రాన్,, సెప్టెంబర్ 2:(ప్రజావినికిడి):**
పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. అమెరికా దాడులతో మళ్లీ అనిశ్చితి ఏర్పడింది. మంగళవారం రాత్రి అమెరికా దాడులు చేయడంతో ఇరాన్ కూడా ప్రతీకార దాడులకు దిగింది. ఇందుకు సంబంధించి ఇరాన్ మీడియాలో పలు కథనాలు వెలువడ్డాయి. ఇరాక్, జోర్డాన్‌పై ఇరాన్ ప్రత్యేక **మిగతా 2లో...**

# జనసేనకు 'జై కొట్టు'





**మొదటిపేజీ తరువాయి**
ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంతో పిఠాపురం జనసేన శ్రేణుల నినాదాలతో మార్మోగిపోయింది.
ఈ సందర్భంగా వేలాది బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. 'జై జనసేన', 'జై పవన్ కల్యాణ్' నినాదాలతో పట్టణ వీధులు దద్దరిల్లాయి. ఈ కార్యక్రమానికి జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన ఆడియో సందేశాన్ని పంపారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యల కారణంగా పవన్ కల్యాణ్ పూర్తిస్థాయిలో సమయం కేటాయించలేకపోతున్నారని, అయినప్పటికీ ఆయన ఆలోచనలు ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం చుట్టూనే ఉంటాయని నాదెండ్ల మనోహర్ తెలిపారు.
అనంతరం నాదెండ్ల మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో కూటమి విజయంలో జనసేన పార్టీ కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. "నిరంకుశ జగన్‌ను ఓడించి, ప్రజల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో మనమందరం సఫలమయ్యాం" అని అన్నారు. పవన్ కల్యాణ్ ఆశయాలకు అనుగుణంగా యువత పార్టీని ముందుకు నడిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలకు వేదికగా నిలిచింది. నాదెండ్ల మనోహర్ కేక్ కట్ చేసి, పవన్ కల్యాణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక గీతాలు, ఎలక్ట్రిక్ వాహనాల ప్రదర్శన ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యువతను పార్టీలో మరింత క్రియాశీలం చేసే లక్ష్యంతో 'జై కొట్టు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

**మొదటిపేజీ తరువాయి**
సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టారు. మాఫీ చేయకుండానే.. 70శాతం మంది రైతులకు కుచ్చుటోపీ పెట్టారు. తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా కేసీఆర్ మారిస్తే.. కాంగ్రెస్ నాశనం చేసింది. రాష్ట్రంలో దరిద్రం దండయాత్ర మొదలుపెట్టి వెయ్యి రోజులు అయింది. రాష్ట్ర సంపదను కొల్లగొట్టే విషయంలో సీఎం, మంత్రులు కొట్టుకుంటున్నారు. కాంగ్రెస్ పాలనలో దిల్లీకి మూటలు.. పదవుల కోసం కీచులాటలు తప్ప ఏం లేదు. రైతుబంధు బంద్ అయ్యింది.. రాహుల్ బంధు మొదలైంది. గోదావరి, కృష్ణా జలాల వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరిగితే మిమ్మల్ని వదిలిపెట్టం. కాళేశ్వరం మీద కక్షకట్టి.. రైతులను శిక్షిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలు, మెస్సీ కోసం నిధులు భారీగా ఖర్చు చేస్తారు. కానీ, రైతులకు నీళ్లు ఇచ్చేందుకు మాత్రం డబ్బులు ఖర్చు పెట్టరు. కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జాబ్ క్యాలెండర్ పేరిట.. జాబ్‌లెస్ క్యాలెండర్ ఇచ్చారు. దిల్లీలో రాహుల్ జెన్ జీని వెంటపెట్టుకొని.. ప్రజాస్వామ్యమని కొటేషన్లు చెబుతున్నారు. తెలంగాణలో మాత్రం నిరుద్యోగులపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు. ఎంగిలి విస్తరాకుల దగ్గర కుక్కలు కొట్టుకున్నట్లు.. రాష్ట్ర సంపాదన కోసం మంత్రులు, ముఖ్యమంత్రి తన్నుకున్నారు. ప్రజా పాలన కాదు వెయ్యి రోజుల శని పాలన అన్నారు. వెయ్యి రోజులుగా ప్రజలకు నరకం చూపిస్తున్నారు. ఆర్థిక, సామాజిక విధ్వంసం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. ఈ శతాబ్దం అతి పెద్ద మోసం కాగ్రెంస్ మోనిఫెస్టో అని విమర్వచించరు. జల ద్రోహం చేస్తున్న జలగల పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు చంచాగిరి చేస్తూ గురువుగారికి దక్షిణగా కృష్ణా, గోదావరి నీళ్లు ఇస్తున్నాడు. అందాల పోటీలకు పెట్టిన ఖర్చులో పదో వంతు ఖర్చు చేస్తే కాఫర్ డ్యాం కట్టి నీళ్లు ఇయ్యొచ్చని ఇంజిర్లు చెప్పారు. వారికి బెల్టు ట్రీట్‌మెంట్ ఉంటుందని భయపెట్టారన్నారు. ఎస్ఎల్‌బీసీ కుప్పకూల్చినా, చెక్కు డ్యాంలు కూలినా బీజేపీ, ఎన్‌డీఎస్ఏ నోరు తెరువదు. జీఆర్ఎంబీలో తెలంగాణ ప్రాజెక్టులు రద్దు చేయాలని ఎజెండా పెడితే పారిపోతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు మోచేయి నీళ్లు తాగే అధికారి ఆదిత్య నాద్ దాస్ ను సలహాదా రుగా పెడితే తెలంగాణకు నీళ్లు ఎలా వస్తాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూములను కొల్లగొడుతున్నారు. రూ.50 వేల కోట్లతో రుణమాఫీ చేస్తామని రూ.20 కోట్లతో ముగించారని మండిపడ్డారు. నీళ్లు అడిగితే కోసి రక్తం చల్లమన్నారు. యూరియా అడిగిన రైతులపై లాఠీ చార్జి చేశారు. కాళేశ్వరంపై కక్ష రైతన్నకు శిక్ష, మోటర్లుకు మీటర్లు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు బందు అయింది. రాహుల్ బంధ్ చాలయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగున్నర కోట్ల అప్పు చేశారు. రియల్ ఎస్టేట్ కుప్ప కూలింది. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పుడున్నది అచ్చ కాంగ్రెస్ కాదు, పచ్చ కాంగ్రెస్ కాదు, లుచ్చ కాంగ్రెస్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో అసలైన కాంగ్రెస్ లేదని తెలంగాణ సమాజాం అనుకుంటుందన్నారు. మొదటి నుంచి వారికి కాకుండా మధ్యలో వచ్చిన వారికి అందలం ఎక్కించార న్నారు. పార్టీ కోసం పని చేసిన వారిని విస్మరించారన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఈ శతాబ్దం అతి పెద్ద మోసం కాగ్రెంస్ మోనిఫెస్టో అని విమర్శించారు.

# మళ్లీ ఉద్రిక్తతలు

**మొదటిపేజీ తరువాయి**
సైనిక దళం ఐఆర్‌జీసీ దాడి చేసింది. కువైత్, బహ్రెయిన్‌లో కూడా పేలుళ్లు సంభవించాయి. సిరిక్ ప్రాంతంలో అమెరికా దాడి వల్ల ఓ పెళ్లింట విషాదం సంభవించిందని ఇరాన్ మీడియా పేర్కొంది. ఓ చిన్నారి సహా నలుగురు మృతి చెందారని, 50 మంది గాయపడ్డారని తెలిపింది. ఈ ఉదంతంపై ఇరాన్ సుప్రీం లీడర్ మండిపడ్డారు. యూఎస్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. యూఎస్‌కు తమ సైన్యం మర్చిపోలేని గుణపాఠం చెబుతుందని ఐఆర్‌జీసీ ప్రతినిధి హుస్సేన్ మొహబి పేర్కొన్నారు. ఈ దాడులు ఎందుకు చేశామా? అని చింతించేలా చేస్తామని హెచ్చరించారు. అయితే, హోర్ముజ్‌లో కమర్షియల్ నౌకలపై ఇరాన్ దాడి చేసే ప్రయత్నం చేయడంతోనే తాము దాడులు చేయాల్సి వచ్చిందని యూఎస్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకూ దాడులు కొనసాగాయని పేర్కొంది. ఇక తమ భూభాగం వైపు వస్తున్న 13 బాలిస్టిక్ మిసైల్స్‌ను మార్గమధ్యంలోనే ధ్వంసం చేశామని జోర్డాన్ మిలిటరీ పేర్కొంది. మరో మూడు మిసైల్స్ నిర్మానుష్య ప్రాంతంలో కూలిపోయాయని తెలిపింది. ఇరాన్ దాడుల వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని చెప్పింది. బుధవారం ఉదయం ఇరాన్ ప్రయోగించిన పలు మిసైల్స్‌ను అడ్డుకున్నామని మరో ప్రకటనలో కువైట్ తెలిపింది. బహ్రెయిన్‌లో కూడా పేలుళ్లు సంభవించినట్టు తెలిసింది. అమెరికా దాడుల్లో చిన్నారి మరణించినట్టు ఇరాన్ మీడియాలో వార్తలు రావడంపై యూఎస్ సెంట్‌కామ్ ప్రతినిధి స్పందించారు. ఇరాన్ దళాల లాగా తాము సామాన్య పౌరులను ఏనాడు టా÷-గ్గ÷ట్ చేయలేదని స్పష్టం చేశారు. దక్షిణ ఇరాన్‌లోని సిరిక్ కౌంటీలో ఉన్న కుహెస్తక్ నగరంలో ఘోరం జరిగింది. ఒక నివాస గృహంలో జరుగుతున్న పెళ్లి వేడుకపై అమెరికా సేనలు క్షిపణితో దాడి చేశాయి. ఈ భయంకరమైన దాడిలో ఒక చిన్నారి సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని, 50 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారని ఇరాన్ రెడ్ క్రెసెంట్ ప్రకటించింది. ఈ దారుణ ఘటనపై ఇరాన్ తీవ్రస్థాయిలో మండిపడింది. ఇదొక అత్యంత క్రూరమైన నేరమని అభివర్ణించింది. అమెరికా చేసిన ఈ దారుణ కాండకు కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు. అమాయకులైన పౌరులపై జరుగుతున్న ఈ దాడులను చూస్తూ అంతర్జాతీయ సమాజం మౌనం వహించడం అత్యంత ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మౌనంగా ఉన్న దేశాలు రేపు తమ వంతు వచ్చినప్పుడు తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని బఘాయీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ళ్లి జరుగుతున్న ఇల్లు అమెరికా క్షిపణి శకలాలు తగలడంతో పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలను ఇరాన్ ప్రభుత్వ మీడియా విడుదల చేసింది. ఇల్లంతా శిథిలాల మయంగా మారిన ఆ వీడియోలు అందరినీ కలచివేస్తున్నాయి. అయితే సిరిక్ కౌంటీలో ఏ లక్ష్యాన్ని ఛేదించేందుకు అమెరికా ఈ దాడి చేసిందనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. పెళ్లి వేడుకపై జరిగిన ఈ దాడికి సంబంధించి అమెరికా ప్రభుత్వం గానీ, సైన్యం గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అమాయకుల ప్రాణాలు తీసిన అమెరికాపై ఇరాన్ ఇప్పటికే ప్రతీకార దాడులు ప్రారంభించింది. జోర్డాన్, కువైట్, బహ్రెయిన్, ఇరాక్ దేశాల్లో ఉన్న అమెరికా అనుబంధ సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ బలగాలు క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడ్డాయి. హోర్ముజ్ జలసంధి సమీపంలో, దక్షిణ ఇరాన్ పరిసరాల్లో భారీ పేలుళ్లు సంభవించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. కొన్ని నెలలుగా అమెరికా, ఇరాన్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి. ఇరు దేశాల మధ్య నెలకొన్న తాజా పరిస్థితులు పశ్చిమాసియాలో మరింత ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి. అమెరికా దాడులకు ఎట్టి పరిస్థితుల్లోనూ దీటుగా బదులిస్తామని ఇరాన్ పదేపదే హెచ్చరిస్తోంది. మరోవైపు ఇరాన్ గనక మరిన్ని దాడులకు పాల్పడితే తీవ్రమైన సైనిక చర్యలు తప్పవని వాషింగ్టన్ కౌంటర్ వార్నింగ్ ఇస్తోంది. ఈ పరిణామాలు భవిష్యత్తులో పెను యుద్ధానికి దారితీసే అవకాశాలు ఉన్నాయని అంతర్జాతీయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఆదివాసీ బిడ్డ ఉకే శిరీషాను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి.

## -సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ.

**బయ్యారం/ ,సెప్టెంబర్ 2.(ప్రజావినికిడి):**
ఇటీవల హైదరాబాదులో దారుణ హత్యకు గురి అయిన ఆదివాసి గిరిజన మహిళ ఉకే శిరీష కుటుంబానికి న్యాయం జరగాలని ఆమె ఆత్మకు శాంతి కలగాలని జగ్గుతండా గ్రామ పంచాయతీ సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నో ఉన్నత చదువులు చదువుకొని తన పేద కుటుంబానికి ఆసరాగా నిలబడి కన్న తల్లిదండ్రుల ఆశలను నెరవేరాలనే సంకల్పంతో హైదరాబాద్ లో నర్సుగా ఉద్యోగం చేస్తున్న శిరీషను హత్య చేయడం చాలా దారుణ ఘటన అన్నారు. ఈ హత్యకు కారణమైన



నిందితులకు వెంటనే కఠినంగా శిక్షించి, శిరీష కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వట్టం సావిత్రి, కంగ్రాతి యాకేష్, ఈసం పావని, మక్కల దుర్గారావు, తేజావత్ రాఘువేంద్ర, తమ్మిశెట్టి



రాందాస్, తునికిపాటి నాగేందర్, వాసం రమణయ్య, కారం ముత్తయ్య, ఆనంద్, నాగేష్, కృష్ణ, లోకేష్, సునీల్, వెంకటేష్, సిద్దు, పెద్దలు, మహిళలు చిన్నారులలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల పాలన ప్రజా రంజకం..

**మొదటిపేజీ తరువాయి**
రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం, గత ప్రభుత్వ అప్పుల భారం ఉన్నప్పటికీ, ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో కేసీఆర్ 'వరి వేస్తే ఉరే' అన్నారని, కానీ తమ ప్రభుత్వం రాగానే వరి సాగుకు మద్దతుగా రూ.500 బోనస్ అందిస్తూ, వరి ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని గుర్తుచేశారు. రైతు సంక్షేమానికై ఇప్పటికే రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నారని ఆరోపించారు.
గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8.21 లక్షల కోట్లకు పైగా అప్పులు, నిలిచిపోయిన బకాయిలు, సర్పంచ్‌ల బకాయిలతో పాటు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ నిధులను కూడా తమ ప్రభుత్వమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. అతి త్వరలోనే మరో 3 లక్షల మందికి కొత్తగా వితంతు, వృద్ధాప్య పింఛన్లు అందజేయబోతున్నామని ప్రకటించారు.

# ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు బీజేపీ కీలక బాధ్యతలు

**మొదటిపేజీ తరువాయి**
'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలకు దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జిగా ఆయనను నియమించింది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా బీజేపీ, ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో విస్తృత ప్రజా సంక్షేమ, సేవా కార్యక్రమాలను చేపట్టనున్నారు. ప్రజాసేవ, దేశాభివృద్ధి సహా 'వికసిత్ భారత్2047' సంకల్పాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఇందులో భాగంగా 'ఆశీర్వాద్ కా దియా', 'నమో సేవా గాథ', 'అంగన్ కా ఉత్సవ్', 'కహానీ బద్లావ్ కి', 'సేవా జ్యోతి యాత్ర' వంటి వినూత్న ప్రజా భాగస్వామ్య సేవలను ప్రజల ముందుకు తీసుకురానున్నారు. దక్షిణాదిలోని అన్ని రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాల సమన్వయం, అమలు, క్షేత్రస్థాయి పర్యవేక్షణ బాధ్యతలను మంత్రి సత్యకుమార్ దగ్గరుండి చూడనున్నారు. ఈ పర్యటనలో భాగంగా తమిళనాడులోని తిరుచిరాపల్లిలో జరగనున్న రాష్ట్రవ్యాప్త వర్క్ షాప్ కు మంత్రి సత్యకుమార్ హాజరవుతున్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సేవా సంకల్ప్ అభియాన్‌ను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ, వ్యూహాలపై ఆయన అక్కడ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు.

# ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

**మొదటిపేజీ తరువాయి**
కల్పనకు సంబంధించి పలు కీలక అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చలు జరిపారు.
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026'కు రాజ్ నాథ్ సింగ్ ను ముఖ్య అతిథిగా సీఎం ఆహ్వానించారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌లో భాగమైన డిఫెన్స్ ఎక్స్‌పోలో కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ భాగస్వామ్యం వహించాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు, మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర వద్ద ప్రతిపాదించిన డీఆర్‌డీఎల్ ప్రాజెక్టుకు ఉచితంగా భూమి కేటాయించాలని కోరారు. ఇక ఆదిలాబాద్ విమానాశ్రయం పునరుద్ధరణ అంశాన్ని రాజ్‌నాథ్ దృష్టికి తీసుకెళుతూ.. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే 750 ఎకరాల భూసేకరణ పూర్తి చేశామని, అవసరమైతే మరో 750 ఎకరాలు సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.
అనంతరం పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడితో సమావేశమైన రేవంత్ రెడ్డి... రాష్ట్రంలోని విమానాశ్రయాల విస్తరణ, అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా ఆదిలాబాద్, వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయాల పనులను వేగవంతం చేయాలని, కొత్త విమానాశ్రయాల ప్రతిపాదనలకు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట మంత్రి గడ్డం వివేక్, ఎంపీలు మల్లు రవి, బలరామ్ నాయక్, అనిల్ కుమార్ యాదవ్ తదితర నేతలు ఈ భేటీలలో పాల్గొన్నారు.

# అయోధ్య రామ మందిరానికి కొత్త సీఈఓ..

## రామ మందిరానికి తొలి సీఈఓగా జీతేంద్ర మిశ్రా ఎంపిక

అయోధ్య రామ మందిరం పరిపాలనకు తొలి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ)గా రిటైర్డ్ ఎయిర్ మార్షల్ జీతేంద్ర మిశ్రాను నియమించే అవకాశం ఉంది. 5 వేల మందికి పైగా దరఖాస్తుదారుల నుంచి ఆయన్ను ఎంపిక చేసినట్లు సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. భారత వైమానిక దళంలో పలు కీలక కమాండ్ బాధ్యతలు నిర్వహించిన జీతేంద్ర మిశ్రా.. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో వెస్ట్రన్ కమాండ్ చీఫ్‌గా పనిచేశారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ బుధవారం కీలక సమావేశం నిర్వహించనుంది. ఈ భేటీలో 12 అంశాలపై చర్చించనున్నారు. ఇందులో రామ మందిరానికి తొలి సీఈఓ నియామకం ప్రధాన అంశంగా ఉంది. సీఈఓకు విస్తృత పరిపాలనా అధికారాలు కల్పించేలా ట్రస్ట్ డీడ్‌లో మార్పులు చేయాలని కూడా నిర్ణయించే అవకాశం ఉంది. 2020 ఫిబ్రవరి 5న ట్రస్ట్ ఏర్పాటైన తర్వాత డీడ్‌లో మార్పులు చేయడం ఇదే తొలిసారి కానుంది. మందిరంలో విరాళాల అక్రమాల ఆరోపణలు, సమర్పణల నగదు మాయం వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత ట్రస్ట్ నిర్వహిస్తున్న మూడో సమావేశం ఇది. ఈ వ్యవహారం నేపథ్యంలో ట్రస్ట్ మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ రాజీనామా చేశారు.
మందిరం పరిపాలనను మరింత ప్రొఫెషనల్‌గా, పారదర్శకంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయి సీఈఓ అవసరమని రామ మందిర నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా గతంలో పేర్కొన్నారు. సీఈఓ ప్రభుత్వ జోక్యం లేకుండా పనిచేస్తారని, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శికి నివేదిస్తారని సమాచారం.
సీఈఓకు చట్టపరమైన, పరిపాలనా, ఆర్థిక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. సంస్థకు అవసరమైన విధానాలు, వ్యవస్థలు, నిర్వహణ పద్ధతులను రూపొందించడం, ట్రస్ట్ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడం, చట్టపరమైన నిబంధనలను పాటించేలా చూడటం వంటి బాధ్యతలు కూడా ఆయన పరిధిలోకి రానున్నాయి. సంస్థ భవిష్యత్ అభివృద్ధి, సమర్థవంతమైన నిర్వహణలో సీఈఓ అత్యున్నత కార్యనిర్వాహక అధికారిగా వ్యవహరించనున్నారు. మందిర భద్రత కోసం శాశ్వత స్థానిక భద్రతా సమన్వయ కమిటీ ఏర్పాటు అంశం కూడా సమావేశం అజెండాలో ఉంది. ట్రస్ట్‌కు అధికారిక మీడియా ప్రతినిధిని నియమించే అంశంపైనా చర్చించనున్నారు. విరాళాల అక్రమాల ఆరోపణలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ పురోగతిని కూడా ట్రస్ట్ సమీక్షించనుంది.

# నాపై కాదు.. ముందు రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోండి

**మొదటిపేజీ తరువాయి**
సరికాదని సురేఖ స్పష్టం చేశారు. మహిళలు స్వతంత్రంగా జీవించాలని రాహుల్ గాంధీ ఎప్పుడూ చెబుతుంటారని అన్నారు. తన కుమార్తెను తీవ్రంగా రెచ్చగొట్టడం వల్లే ఆమె ఆ వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందని చెప్పారు. పార్టీలో బీసీలకు ఒక న్యాయం... రెడ్డి సామాజిక వర్గాలకు మరో న్యాయమా? అని ప్రశ్నించారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలు ఎంతోమంది అనుచిత వ్యాఖ్యలు చేసినా చర్యలు తీసుకోలేదని, కేవలం బీసీలనే టార్గెట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. పదేళ్లు తానే సీఎంగా ఉంటానని రేవంత్‌రెడ్డి సొంతంగా చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం? అని సురేఖ ప్రశ్నించారు. రాష్ట్ర కేబినెట్‌లోని పలువురు మంత్రులపై అనేక ఆరోపణలు ఉన్నాయని.. రేవంత్ పాలనపై మంత్రులు, సీనియర్ నేతల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు తనను రాజీనామా చేయమని అధిష్ఠానం కోరలేదని, జరిగిన పరిణామాలన్నింటినీ రాతపూర్వకంగా హైకమాండ్‌కు నివేదించినట్లు తెలిపారు.

# పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీరు

**మొదటిపేజీ తరువాయి** గోదావరి జలాలను విడుదల చేసి జలహారతి ఇచ్చారు. ముఖ్యమంత్రికి సంప్రదాయ కోలాటంతో స్వాగతం పలికారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి జిల్లాకు నీరు ఇస్తున్నందుకు సూచికగా పాయకరావుపేట వద్ద శిలాఫలకాన్ని సీఎం ఆవిష్కరించారు. కూటమి ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి శిలాఫలకం వద్ద సీఎం చంద్రబాబు ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, వంగలపూడి అనిత, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఎడమ కాలువ నుంచి అనకాపల్లి జిల్లా వరకూ వచ్చిన గోదావరి జలాలకు ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు చేశారు. పాయకరావుపేట వద్ద పోలవరం ఎడమ కాలువ క్రాస్ రెగ్యులేటర్ నుంచి గోదావరి జలాలను ఉత్తరాంధ్ర జిల్లాలకు విడుదల చేశారు. ఎడమ కాల్వ ద్వారా వదిలే నీటితో నాలుగు జిల్లాల పరిధిలో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు ఇచ్చేలా ఏపీ ప్రభుత్వం ప్రణాళిక రచించింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
గురువారం 3 సెప్టెంబర్ 2026

# తెలంగాణ పొట్టు లారీ యజమానుల సంక్షేమ సంఘానికి నూతన కమిటీ

**లారీ యజమానుల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం**

**కిరాయిలు, పోలీసుఆర్టీఓ ఇబ్బందులు, పొట్టు మిల్లుల సమస్యలపై పోరాటం**






**ఎల్బీనగర్, (ప్రజావినికిడి): సెప్టెంబర్ 02:** తెలంగాణ రాష్ట్రంలోని పొట్టు లారీ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం,వారి సంక్షేమం కోసం తెలంగాణ పొట్టు లారీ యజమానుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. బుధవారం హస్తినాపురంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన లారీ యజమానులు, సంఘం ప్రతినిధులు పాల్గొని తమ సమస్యలపై విస్తృతంగా చర్చించారు.లారీ యజమానులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ముఖ్యంగా లారీలకు సరైన కిరాయిలు లభించకపోవడంపోలీసుల తనిఖీల సందర్భంగా ఎదురవుతున్న ఇబ్బందులు, ఆర్టీఓ శాఖకు సంబంధించిన సమస్యలు, పొట్టు మిల్లులు, కంపెనీల వద్ద లారీ యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యుడు సిహెచ్. యాదగిరి మాట్లాడుతూ, పొట్టు లారీ యజమానులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.లారీల నిర్వహణ ఖర్చులు,డీజిల్ ధరలు,డ్రైవర్లు, ఇతర నిర్వహణ వ్యయాలు పెరుగుతున్న నేపథ్యంలో లారీలకు తగిన కిరాయిలు లభించకపోవడం యజమానులపై ఆర్థిక భారాన్ని మోపుతోందన్నారు.అదే విధంగా పోలీసులు, ఆర్టీఓ అధికారుల నుంచి ఎదురయ్యే సమస్యలను కూడా నూతన కమిటీ ద్వారా పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.పొట్టు మిల్లులు,వివిధ కంపెనీల వద్ద లారీ యజమానులకు ఎదురవుతున్న సమస్యలను కూడా సంబంధిత యాజమాన్యాలతో చర్చించి పరిష్కరించేందుకు సంఘం తరఫున చర్యలు తీసుకుంటామని తెలిపారు. లారీ యజమానులందరూ ఐక్యంగా ఉంటేనే తమ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించుకోగలమని ఆయన పేర్కొన్నారు.

సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాబోయే కొద్ది రోజుల్లోనే పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడంతో పాటు జిల్లాల వారీగా కమిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు.ప్రతి జిల్లాలో లారీ యజమానుల సమస్యలను గుర్తించి,వాటిని రాష్ట్ర స్థాయికి తీసుకువచ్చి పరిష్కారం కోసం కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. సంఘాన్ని కేవలం కమిటీకి పరిమితం చేయకుండా ప్రతి లారీ యజమానికి అండగా నిలిచే విధంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.

సమావేశంలో లారీ యజమానుల సంక్షేమం, సంఘం భవిష్యత్ కార్యాచరణ, జిల్లాల వారీగా సభ్యత్వ నమోదు,స్థానిక సమస్యలపై అధికారులతో చర్చలు తదితర అంశాలపై కూడా చర్చించారు. లారీ యజమానుల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణ కోసం సంఘాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని నిర్ణయించారు.

నూతన రాష్ట్ర కమిటీ సభ్యులు

సిహెచ్. యాదగిరి,బండ సుధాకర్ రెడ్డి, అరవింద్, జాడేరు,శ్రవణ్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్, నాగేశ్వరరావు, రాములు,శ్రీధర్ రెడ్డి,శంకర్, రత్నాకర్, వెంకటేష్,శ్రీధర్ రెడ్డి,సాయి, ఇస్మాయిల్, వెంకటరామి రెడ్డి, వెంకటరెడ్డి లను రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

త్వరలోనే పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీతో పాటు జిల్లాల వారీగా కమిటీలను ఏర్పాటు చేసి, లారీ యజమానుల సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణను ప్రారంభిస్తామని సంఘం ప్రతినిధులు తెలిపారు.

# ప్రతి శుభ సందర్భం ఒక మొక్కకు శ్రీకారం కావాలి

**సౌత్ ఎండ్ పార్క్ కాలనీలో ఈసీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం**





**ఎల్బీనగర్, (ప్రజావినికిడి): సెప్టెంబర్ 2,** మన్సూరాబాద్ ఎల్బీనగర్ లోని సౌత్ ఎండ్ పార్క్ కాలనీలో పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా ఈసీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.

సదరన్ రైల్వేస్‌లో అధికారిగా సేవలందించి ఇటీవల పదవీ విరమణ పొందిన ఉపేందర్ రెడ్డి సహకారంతో సౌత్ ఎండ్ పార్క్‌లో పలు రకాల మొక్కలను నాటారు.కాలనీ పరిసరాలను పచ్చదనంతో నింపడంతో పాటు,భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందించారు.ఈ సందర్భంగా ఈసీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కార్యదర్శి డా. మార్కండేయులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా స్వీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు.మనం నాటే ప్రతి మొక్క భవిష్యత్ తరాలకు అందించే విలువైన బహుమతి అని ఆయన పేర్కొన్నారు.మన జీవితంలోని ప్రతి శుభ సందర్భాన్ని ఒక మొక్క నాటడంతో ప్రారంభిస్తే, ఆనందాన్ని ప్రకృతితో పంచుకున్నట్లవుతుంది. పుట్టినరోజులు, వివాహాలు, వార్షికోత్సవాలు వంటి సందర్భాల్లో మొక్కలు నాటే సంస్కృతిని ప్రతి కుటుంబం అలవర్చుకోవాలి. అని డా. మార్కండేయులు పిలుపునిచ్చారు.ఈసీజీ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు డా. నోముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మొక్కలు నాటడం కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా ఒక జీవన విధానంగా మారాలని అన్నారు.నేడు నాటిన మొక్కను సంరక్షించడం కూడా నాటినంతే ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.ప్రతి కాలనీ,ప్రతి విద్యాసంస్థ,ప్రతి కుటుంబం పచ్చదనం పెంపొందించడంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. చాలా కాలం తరువాత స్వయంగా మొక్కలు నాటే అవకాశం రావడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు.ఇకపై తన కుటుంబంలోని పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, వివాహాలు మరియు ఇతర శుభ సందర్భాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలను ప్రోత్సహిస్తానని ఆయన ప్రకటించారు.ప్రకృతిని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత. మన జీవితంలోని ప్రతి మంచి సందర్భం ప్రకృతికి కూడా ఒక ఆశీర్వాదంగా మారాలి.ఒక శుభ సందర్భం ఒక మొక్క అనే ఆలోచనను ముందుకు తీసుకెళ్లాలి అని ఉపేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఈసీజీ ఫౌండేషన్ తరఫున డా. మార్కండేయులు,డా.నోముల వెంకటేశ్వర్లు, వేణుగోపాల్,నర్సింహన్,అలాగే సౌత్ ఎండ్ పార్క్ కాలనీ జనరల్ సెక్రటరీ రవికుమార్, గురునాథ్ రెడ్డి తదితర పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ఈసీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

# కమ్మధనం గురుకులంలో గిరిజన విద్యార్థిని మృతిపై ఎల్ హెచ్ పి ఎస్ ఆరా..

**అశ్విని మృతిపై పలు అనుమానాలు**

**లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబల్ నాయక్ ఆరోపణలు**

**నేడు భారీ ఆందోళనకు ఎల్ హెచ్ పి ఎస్ పిలుపు..**







**షాద్ నగర్,(ప్రజావినికిడి):**

షాద్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని కమ్మధనం గురుకుల పాఠశాలలో ముడావత్ అశ్విని అనే గిరిజన విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం తీవ్ర కలకలం రేపింది. విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం ఉన్నప్పటికీ, అశ్విని మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు ఆరోపించారు. విషయం తెలుసుకున్న లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్‌తో పాటు పలువురు గిరిజన నాయకులు, కమిటీ సభ్యులు కమ్మధనం గురుకుల పాఠశాలను సందర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలను పాఠశాల ప్రిన్సిపల్‌తో పాటు తోటి విద్యార్థులను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు.అయితే పాఠశాల యాజమాన్యం ఇచ్చిన సమాధానాలు తమకు సంతృప్తికరంగా లేవని నాయకులు తెలిపారు.దీంతో విద్యార్థిని మృతి వెనుక అసలు కారణాలను సమగ్రంగా వెలికితీయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాంబాల్ నాయక్ మాట్లాడుతూ, పాఠశాల నిర్వహణలో నిర్లక్ష్యం కనిపిస్తోందని ఆరోపించారు. అశ్విని మృతిపై ప్రిన్సిపల్ నుంచి తమకు సరైన సమాధానాలు రాలేదని,దీంతో అనుమానాలు మరింత బలపడుతున్నాయని అన్నారు. అశ్విని మృతిని కేవలం ఆత్మహత్యగా పరిగణించకుండా అనుమానాస్పద మృతిగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఘటనకు సంబంధించిన అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి వాస్తవాలను బయటపెట్టాలని కోరారు.గురుకుల పాఠశాలల్లో వరుసగా చోటుచేసుకుంటున్న ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి స్పందించాలని రాంబాల్ నాయక్ డిమాండ్ చేశారు.అశ్విని కుటుంబానికి ప్రభుత్వం తగిన పరిహారం అందించాలని, ఘటనపై పూర్తిస్థాయి పారదర్శక విచారణ జరిపించాలని కోరారు. విచారణలో ఎవరి నిర్లక్ష్యం లేదా తప్పిదం బయటపడినా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అశ్విని మృతికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నేడు షాద్‌నగర్ పట్టణ కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే ఆందోళనలను రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గోపాల్ నాయక్, సంజు నాయక్, సుధాకర్ నాయక్, అయోధ్య శ్రీనివాస్,చందర్ నాయక్,రాజేష్ నాయక్,మేగ్య నాయక్,పాండు నాయక్,పవన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శీలం శ్రీను ఆధ్వర్యంలో షాద్‌నగర్‌లో వైఎస్ఆర్ 17వ వర్ధంతి ఘన నివాళులు





**షాద్‌నగర్,(ప్రజావినికిడి):** మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని వైఎస్ఆర్సీపీ యువనేత శీలం శ్రీను ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. షాద్‌నగర్‌లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారుఈ సందర్భంగా శీలం శ్రీను మాట్లాడుతూ, తెలుగు ప్రజల గుండెల్లో కొలువైన మహానేత వైఎస్ఆర్ అని కొనియాడారు. రాజశేఖరరెడ్డి అంటే సంక్షేమం.. సంక్షేమం అంటే రాజశేఖరరెడ్డి అని పేర్కొన్నారు.2004 నుంచి 2009 వరకు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో ఆరోగ్యశ్రీ,ఫీజు రీయింబర్స్‌మెంట్,రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేసి పేదల సంక్షేమానికి కృషి చేశారని తెలిపారు. ముఖ్యంగా రైతు సంక్షేమమే లక్ష్యంగా ఆయన తీసుకున్న నిర్ణయాలు చిరస్మరణీయమన్నారు.వైఎస్ఆర్ మరణించి 17 సంవత్సరాలు గడుస్తున్నా ప్రజల గుండెల్లో ఆయన చెరగని ముద్రగా నిలిచిపోయారని అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ అభిమాని రమాదేవి,పత్తి సంతోష్, కుంటోళ్ల నరేష్, జహంగీర్, ఈదులపల్లి నర్సింహా, మనసాని రాంరెడ్డి,ఇసాక్, ఆవ శివ, చెన్నయ్య గౌడ్, ప్రవీణ్,సందీప్, ప్రకాష్ చారి, వెంకటేష్, గిరిబాబు, శ్రీనివాస్ రెడ్డి, నయూమ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎన్ రెడ్డి డివిజన్ లో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏర్పాటు.



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):** పద్మశ్రీ మందకృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జి కొమ్ము రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం ఎల్బీనగర్ నియోజకవర్గం బీఎన్ రెడ్డి డివిజన్ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏర్పాటు చేసిన అనంతరం నియామక పత్రాలు అందజేశారు. నూతనంగా ఎన్నికైన వారిలో అధ్యక్షులుగా కొమ్ము లింగన్న,ఉపాధ్యక్షులుగా ఇరుగు లింగరాజు,ప్రధాన కార్యదర్శిగా ఇరుగు మల్లయ్య,ప్రధాన కార్యదర్శిగా ఇరుగు వెంకటేష్,అధికార ప్రతినిధిగా వాడాకోలా శ్రీకాంత్, కార్యదర్శులుగా తలారి సతీష్,సహాయ కార్యదర్శులుగా కొమ్ము మల్లేష్, ఇరుగు వేణు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసమానతలు లేని సమాసజాన్ని నిర్మిచాలి..

**మంద కృష్ణ మాదిగ..**



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):** అసమానతలు లేని సమాసజాన్ని నిర్మిచాలని పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన నాయకులు బుధవారం నాడు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగని మర్యాద పూర్వకంగా కలసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ, సమాజం లో సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని కోరారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను దీవించారు. ఈకార్యక్రమంలో చంపాపేట్ అధ్యక్షులు బీసన్న మాదిగ, ఉపాధ్యక్షులు మహేష్ మాదిగ, మన్సు రాబాద్ డివిజన్ అధ్యక్షులు కాశీ మాదిగ,ఎం ఎస్ పి అధ్యక్షులు నర్రా శ్రీనివాస్ మాదిగ, ఉపాధ్యక్షులు గండికోట భీంరాజ్,సీనియర్ నాయకులు బత్తిన సుధాకర్ మాదిగ ప్రకాష్ మాదిగ,రాజు మాదిగ,సురేష్ మాదిగ, నరసింహ మాదిగ,నర్సింగ్ రావు మాదిగ, మౌలాలి మాదిగ, రాజు మాదిగ, చిచ్చా మాదిగ,క్రాంతికుమార్ దేవా మాదిగ, రాము,ప్రకాష్ మాదిగ, బోడగుట్ట రాజు, మాదిగ రాజుకర్, మధు,సునీల్ మాదిగ,రంగన్న మాదిగ,తదితరులు పాల్గొన్నారు.ం

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ నియామక పత్రాల అందచేత..



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల నిర్మాణ పక్రియలో భాగంగా మున్సిపాలిటీ కాలనీలో కోళ్లరు శ్రీహరి ఆధ్వర్యంలో బుధవారం కమిటీ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇంచార్జి కొమ్ము రాజశేఖర్ మాదిగ హాజరై ఉద్యమ అవశ్యకత, ప్రస్తుత పరిణామాలు, నాయకుల కర్తవ్యాలు, భవిష్యత్ లక్ష్యాలు వివరించి ఎమ్మార్పీఎస్ కమిటీ ప్రకటించడం జరిగింది. అనంతరం మంద కృష్ణ మాదిగ సందేశాన్ని వివరిస్తూ నూతన కమిటీని ఎన్నుకొని నియామక పత్రాలు అందజేశారు. నూతన కమిటీ లో భాగంగా చైతన్యపురి డివిజన్ అధ్యక్షులుగా చిత్రం పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి గా కళ్యాణ్ బాబు,ఉపాధ్యక్షులుగా కృష్ణ తేజా, కోశాధికారిగా కొల్లూరి వినోద్,ప్రధాన కార్యదర్శిగా బంటీ, ఉపాధ్యక్షులుగా కిట్టు,శివ కార్యదర్శులుగా అభిషేక్,శశి, వినోద్, సహాయ కార్యదర్శిలుగా కార్తీక్ బాబు, అవినాష్ ఎన్నికైనారు.

# మార్కులు మళ్లీ సాధించవచ్చు.. ప్రాణాలు కోల్పోవద్దు

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**విద్యార్థిని అశ్విని మృతిపై ఎమ్మెల్యే దిగ్భ్రాంతి..**

**కమ్మదనం గురుకుల పాఠశాలను హుటాహుటిన సందర్శించిన ఎమ్మెల్యే**

**విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే**

**ఆర్డీవో సరిత, సీఐ సీతారాం, ఎంఆర్ఓ నాగయ్య తదితర అధికారులతో సంఘటనపై ఆరా**

**సంఘటన స్థలాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు..**



సంఘటనా స్థలాలు ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న బక్కని నర్సింహులు



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
మార్కులు పోతే మళ్లీ కష్టపడి చదివి సాధించవచ్చని, కానీ విలువైన ప్రాణాలు పోతే తిరిగి రావని షాద్‌నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. పరీక్షల్లో ఫెయిల్ అయ్యామని, మార్కులు తక్కువ వచ్చాయని లేదా మరేదైనా కారణంతో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం ఎంతో ముఖ్యమని ఆయన సూచించారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూక్‌నగర్ మండలం కమ్మదనం ప్రభుత్వ గురుకుల పాఠశాలలో బుధవారం ఇంటర్ సెకండియర్ విద్యార్థిని మూడవత్ అశ్విని తన వసతి గృహంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హుటాహుటిన గురుకుల పాఠశాలను సందర్శించారు. అధికారులతో కలిసి గురుకులానికి చేరుకున్న ఆయన ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, హాస్టల్ సిబ్బందితో మాట్లాడి సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆర్డీవో సరిత, పట్టణ సీఐ సీతారాం, ఎమ్మార్వో నాగయ్య,ఏవో జ్యోతి తదితర అధికారులతో మాట్లాడి సంఘటనకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీశారు.

గురుకులంలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న అశ్వినికి బుధవారం నెలవారీ పరీక్షలు నిర్వహిస్తున్న క్రమంలో కెమిస్ట్రీ సబ్జెక్టులో 23 మార్కులకు గాను మూడు మార్కులు వచ్చాయి.దీంతో ఆమె తీవ్ర నిరాశకు గురైనట్లు తెలుస్తోంది. మార్కుల జాబితా ఇచ్చిన క్రమంలో తన ఆన్సర్‌షీట్‌ను మార్చి మళ్లీ రాసి ఉపాధ్యాయురాలికి అందజేసింది. అయితే ఇప్పటికే మూడు మార్కులు వచ్చాయని, మళ్లీ ఆన్సర్‌షీట్ ఎందుకు రాస్తున్నావని ఉపాధ్యాయురాలు ఆమెకు సూచించినట్లు సమాచారం.

మూడు మార్కులు వచ్చాయన్న అవమానభారంతో అశ్విని తన వసతి గృహానికి వెళ్లి పడకగదిలోని సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.కొన ఊపిరితో ఉన్న అశ్వినిని గుర్తించిన సిబ్బంది హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆమె ప్రాణాలు కోల్పోయినట్లు నిర్ధారించారు. అయినప్పటికీ ఎలాగైనా ప్రాణాలు దక్కించుకోవాలనే ఆశతో ఉపాధ్యాయులు ఆమెను మళ్లీ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కూడా ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించడంతో గురుకుల సిబ్బంది, విద్యార్థులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ సంఘటనపై ఆర్డీవో సరిత, సీఐ సీతారాం, ఎస్ఐ సైదులు, ఎమ్మార్వో నాగయ్య,ఏవో జ్యోతి తదితర అధికారులు గురుకుల పాఠశాలకు చేరుకొని జరిగిన సంఘటనపై ఆరా తీశారు. సంఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు.




అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు కూడా సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మార్కులు తక్కువ వచ్చాయని అవమానభారంతో విద్యార్థిని ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు తెలిపారు.

అశ్విని మృతిపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మార్కులు తక్కువ వచ్చాయని అవమానభారంతో కృంగిపోయి అశ్విని ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమని అన్నారు. ఆడపిల్లలు ఎంతో ఆత్మస్థైర్యంతో ఈ సమాజంలో మెలగాలని ఆయన సూచించారు. అశ్వినికి కొంత అనారోగ్య సమస్యలతో పాటు మానసికంగా కృంగిపోయిన పరిస్థితులు ఉండటంతోనే ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సంఘటనపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని స్థానిక అధికారులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని పెంపొందించడంతో పాటు,వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

కాగా,ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లు సీఐ సీతారాం మీడియాకు వెల్లడించారు. విద్యార్థులు ఎలాంటి పరిస్థితుల్లోనైనా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని, జీవితంలో ఎదురయ్యే అపజయాలను ధైర్యంగా ఎదుర్కోవాలని ఎమ్మెల్యే శంకర్ సూచించారు. మార్కులు తక్కువ రావడం జీవితానికి ముగింపు కాదని, మళ్లీ కష్టపడి చదివి మంచి మార్కులు సాధించవచ్చని, కానీ కోల్పోయిన ప్రాణాన్ని తిరిగి తీసుకురావడం సాధ్యం కాదని ఆయన అన్నారు.







# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ తీవ్ర ఆగ్రహం

**షాద్‌నగర్‌లో 420 అడుగుల ఫ్లెక్సీతో బీఆర్ఎస్ భారీ నిరసన ర్యాలీ.. ప్రజలకు కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ..**












**షాద్‌నగర్,(ప్రజావినికిడి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి, ఇచ్చిన హామీలను విస్మరించి కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తోందని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా ఆ పార్టీ ఎన్నికల హామీల వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ,

ఎన్నికల సమయంలో అమలుకు సాధ్యం కాని హామీలను గుప్పించి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారం చేపట్టిన తర్వాత ప్రజలకు ముఖం చాటేసిందని మండిపడ్డారు. వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. వెయ్యి రోజులు పూర్తయినా ఒక్కొక్క హామీ కోసం ప్రజలు ఎదురుచూసే పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, పేదలు, కార్మికులు ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందేవని అన్నారు.కానీ నేటి కాంగ్రెస్ పాలనలో సంక్షేమ పథకాలకు కోతలు, బకాయిలు, కాలయాపన తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్లు, న్యూట్రిషన్ కిట్లు, కంటి వెలుగు, పల్లె దవాఖానాలు వంటి ప్రజలకు ఉపయోగపడిన అనేక కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. రైతులకు సాగునీరు, పెట్టుబడి సాయం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్,ఉద్యోగాలు, యువతకు అవకాశాలు వంటి అంశాల్లో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందన్నారు.రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులపై సరైన దృష్టి పెట్టకుండా, అభివృద్ధి కార్యక్రమాలను పక్కనబెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపులకే ప్రాధాన్యత ఇస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ఆదాయం ప్రతి ఏటా పెరుగుతున్నప్పుడు ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలను ఎందుకు కొనసాగించడం లేదని ప్రశ్నించారు. "కేసీఆర్ పాలనలో సంక్షేమం కనిపించింది.. రేవంత్ పాలనలో సంక్షోభం కనిపిస్తోంది. కాంగ్రెస్ ఇచ్చిన హామీల కోసం ప్రజలు వెయ్యి రోజులుగా ఎదురుచూస్తున్నారు.ఇక ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితిలో లేరు" అని అంజయ్య యాదవ్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భాగంగా షాద్‌నగర్ పట్టణంలో వెయ్యి అడుగుల పొడవైన భారీ నిరసన ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రజలు, వాహనదారులకు కాంగ్రెస్ ప్రభుత్వ హామీలుబకాయిలను వివరిస్తూ కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేదంటే రాబోయే రోజుల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గుర్తించి ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ భారీ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, నరేందర్,మాజీ ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబల్ నాయక్, మాజీ స్త్రీ,శిశు సంక్షేమ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి తదితరులతో పాటు మాజీ మార్కెట్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు,మాజీ ఎంపీపీలు,మాజీ జడ్పీటీసీలు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు,మాజీ గ్రంథాలయ చైర్మన్లు,మాజీ వైస్ చైర్మన్లు, మాజీ వైస్ ఎంపీపీలు, బీఆర్ఎస్ మండల,గ్రామ, మున్సిపాలిటీ, వార్డు అధ్యక్షులు, ప్రస్తుత,మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ యువత, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై తెలంగాణ భవన్‌లో ఛార్జ్ షీట్ విడుదల..

**విడుదల చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు..**

**మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సిలతో పాల్గొన్న: ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
రాష్టంలో కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై తెలంగాణ భవన్‌లో ఛార్జ్ షీట్ విడుదల చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు హరీష్ రావు,తలసాని శ్రీనివాస్‌శీ యాదవ్,సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ ఆలీ,సత్యవతి రాథోడ్,పొన్నాల లక్ష్మయ్య, ఎమ్మెల్సీలు,నవీన్ కుమార్ రెడ్డి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,ఎల్ రమణ,సురభి వాణిదేవి,మాజీ ఎంపీలు రావుల చంద్రశేఖర్ రెడ్డి,మాలోత్ కవిత,కేఆర్ సురేష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ ఛైర్మన్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కమ్మదనం గురుకుల పాఠశాలలో ఇంటర్ విద్యార్థిని మృతి.

**గురుకుల పాఠశాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు..**





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
కమ్మదనం గురుకుల పాఠశాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే,టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతోపాటు మానసిక దృఢత్వం,ఆధ్యాత్మిక చింతన యోగా వంటి సాధనాల ద్వారా ఎన్ని కష్టాలనైనా ఎదుర్కొనే సామర్థ్యం వస్తుందని తద్వారా విద్యార్థులు ఉన్న శిఖరాలకు చేరుకోవచ్చని మనస్థాపనతో అఘాయిత్యాలకు, ఆత్మహత్యలకు పాల్పడవద్దని విద్యార్థులకుసూచించారు. వెనకబడిన జిల్లాగా పేరుగాంచిన మహబూబ్నగర్ జిల్లాలో విద్యా వెలుగులు నింపడానికి 1996లో నారాచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నాటి షాద్ నగర్ ఎమ్మెల్యేగా బక్కని నరసింహులు ఆధ్వర్యంలో షాద్ నగర్ నియోజకవర్గం ఫారుక్ నగర్ మండలం కమ్మదనం గ్రామంలో గురుకుల పాఠశాల ప్రారంభించడం జరిగింది.ఈ పాఠశాలను జన్మభూమి కార్యక్రమంలో భాగంగా రెండుసార్లు నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించడం జరిగింది అని బక్కని నరసింహులు తెలిపారు.

## బాలాపూర్ డివిజన్‌లో డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి నివాళి..

**మాజీ మేయర్ శ్రీమతి చిగిరింత పారిజాత..**



**బాలాపూర్,(ప్రజావినికిడి):**మహేశ్వరం నియోజకవర్గం, జిహెచ్ఎంసి పరిధిలోని బాలాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి, ప్రజా నాయకుడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,మాజీ మేయర్ శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరై,వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో మాట్లాడుతూ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు నిరుపేదల జీవితాల్లో నిరంతరం వెలుగులు నింపుతున్నాయని,ఆయన ప్రజా సంక్షేమ పాలనతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి,మార్కెట్ కమిటి డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, బలింగని జంగయ్య, డివిజన్ అధ్యక్షులు నీరుడు శ్రీరాములు బాలాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలుపై

# కుత్బుల్లాపూర్ లో బిఆర్ఎస్ నిరసన..



**కాంగ్రెస్ దగా పాలనపై రణరంగంగా మారిన కుత్బుల్లాపూర్ చౌరస్తా..**

**420 దొంగ హామీలకు..**

**420 అడుగుల బ్యానర్‌తో వినూత్న నిరసన..!**

**ఆరు గ్యారెంటీలు ఎక్కడ..?**

**రైతు భరోసా ఏమైంది..?**

**మహిళలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి..?**

**యువతకు ఉద్యోగాల మాట ఏమైంది..?**

**ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఎక్కడ కలిసిపోయాయి..?**

**కుత్బుల్లాపూర్ గడ్డమీద ఉద్యమం ఎగిసింది..!**

**ప్రజల హక్కుల కోసం పోరాటం మొదలైంది..!**

**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కె.పి. వివేకానంద్ ఆధ్వర్యంలోపెద్ద ఎత్తున నిర్వహించిన ధర్నాతో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై గర్జించిన బీఆర్ఎస్ శ్రేణులు..ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు రేవంత్ సర్కార్ ని విడిచిపెట్టే ప్రసక్తే లేదు.. బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు.
కాంగ్రెస్ వెయ్యి రోజుల దగా పాలనపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన నిరసనలో భాగంగా కుత్బుల్లాపూర్ లో మొదటి రోజు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ చౌరస్తా లో బిఆర్ఎస్ఎల్పీ విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మీడియా ముఖంగా కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల దగా పాలనపై బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి తమ నిరసనను తెలియజేసి ప్రభుత్వ 1000 రోజుల విఫల పాలనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,
మలిదశ తెలంగాణ ఉద్యమంలో బిఆర్ఎస్ శ్రేణులు ఏ విధంగా పాల్గొన్నారో, నేడు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల దగాపాలనపై మరో మారు కదం తొక్కిన గులాబీ దండును చూస్తుంటే కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నిస్తే రేవంత్ సర్కార్ కెసిఆర్ పై వ్యక్తిగత దూషణలకు దిగుతూ ప్రజలను దారిమళ్లిస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుంది.ప్రభుత్వ వైఫల్యాలపై,ప్రజలకు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ పార్టీ సమర శంఖం పూరించింది.
అబద్దుల పునాదులపై ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లో ఇస్తానన్న హామీలు 1000 రోజులైనా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తా ఉన్నారు అని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు.రేవంత్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు రేవంత్ సర్కార్ ని విడిచిపెట్టే ప్రసక్తే లేదు.విద్యార్థిని, విద్యార్థులకు స్కూటీలు ఇస్తా అన్నడు. విద్యాభరోసా కార్డు అన్నడు. మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ప్రకటిస్తాం,జాబ్ క్యాలెండర్ అన్నడు.కల్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తా అని అబద్ధపు బూటక మాటలను చెప్పి , ఇప్పుడు నీ ముఖం ఎక్కడ పెట్టుకుంటవ్ రేవంత్ రెడ్డి అని విమర్శించారు. మీ కాంగ్రెస్ నాయకులను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఎన్నడు నమ్మలేదు, అందుకే ఢిల్లీ నుంచి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను పిలిపించుకొని దొంగ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేశారు.రేవంత్ రెడ్డి తన అనుయాయులతో స్క్వేర్ ఫీట్ కు వంద రూపాయలను వసూలు చేసే విషయాన్ని ప్రజలు గమనిస్తూ ఉన్నారు.నువ్వు నందో,పందో, పందికొక్కొ అసెంబ్లీలో తెలుస్తాం.కేసీఆర్ ని రాజీనామా చేయాలని ప్రజలను కోరాలని కాంగ్రెస్ నాయకులను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయమంటున్నవ్ కదా రేవంత్ రెడ్డి,మీ కాంగ్రెస్



నాయకులు ప్రజల్లోకి వెళ్లితే బట్టలిప్పి కొట్టడం ఖాయం. నువ్వు వెయ్యి రోజుల్లో ప్రజలకు ఏమి చేశావో చెప్పు..మాపై బురద జల్లే ప్రయత్నం చేస్తే ప్రజలు క్షమించరు.ఖబడ్దార్ రేవంత్ రెడ్డి..ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు మిమ్మల్ని వదిలే ప్రసక్తే లేదు.ఈ నిరసన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కుంట సిద్ధిరాములు, బూరుగు బావిసత్యనారాయణ, మహిళా నాయకురాలు శ్రీదేవి మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాగులపల్లి శివారు వాగును పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహాలు..







**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
షాద్ నగర్ నుండి వీర్లపల్లి వెళ్లే రహదారిలో లింగారెడ్డి గూడా నాగులపల్లి శివార్ల మధ్య నిర్మించిన బ్రిడ్జి కి వచ్చే వరద నీరు డైవర్షన్ కొరకు పైపుల నిర్మాణం చేపట్టిన వెంచర్ నిర్వాహకులు భారీ వర్షాలు కురిస్తే పైన ఉన్న బొబ్బిలి చెరువు నుండి వరద అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న ఈ ప్రాంతంలో ఇరిగేషన్ శాఖ అధికారులు వాగు డైవర్షన్ కు ఎన్ఓసీలు ఎలా జారీ చేశారని ఒక్కని నరసింహులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయంపై ఇరిగేషన్ శాఖ డిఈని వివరణ కోరగా ఎస్సీ స్థాయి అధికారులు ఇచ్చిన దానికి మాకు ఎలాంటి సంబంధం లేదని ఆయన పట్ల దురుసుగా సమాధానం ఇచ్చారు.ఈ విషయంపై ఆర్డిఓ ను వివరణ కోరగా ఇరిగేషన్ శాఖ అధికారులు తప్పుల మీద తప్పులు చేస్తూ అవన్నీ రెవెన్యూ అధికారులపైన రుద్దడం సమంజసం కాదని ఈ విషయం పైన త్వరలోనే ఇరిగేషన్ శాఖ అధికారులతో మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ విషయంపై స్పందించిన మాజీ ఎమ్మెల్యే టిడిపి జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు కాని నరసింహులు తెలంగాణ చీఫ్ సెక్రటరీకి ఈ సంఘటన విషయంమై ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

# భూ సమస్యలపై రైతులు నేరుగా అధికారులను సంప్రదించాలి..

**అసైన్డ్ భూములు కొనుగోలు చేస్తే క్రిమినల్ కేసులు..**

**రెవెన్యూ అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి..**





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** నియోజకవర్గంలోని లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు రిజర్వాయర్ నిర్మాణానికి రైతుల నుండి 191ఎకరాల భూమిని సేకరించడం జరిగిందని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి వివరించారు.బుధవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో డివిజన్ స్థాయి రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు లక్ష్మీదేవి పల్లె రిజర్వాయర్ నిర్మాణానికి భూసేకరణ పనులు సమర్ధవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో మొత్తం 27 మండలాలు ఐదు డివిజన్ లు ఉన్నాయని తెలిపారు. మొదటి విడతగా జిల్లాలోని108గ్రామపంచాయతీలకు రీ సర్వే కోసం నోటీసులు ఇవ్వడం జరిగిందని వివరించారు. జిల్లాలో 281 మంది లైసెన్సుడు కలిగిన సర్వేయర్లను ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని వివరించారు.
ఒక్కొక్క సర్వేయర్ నెలకు 500 ఎకరాల వరకు సర్వే చేయవచ్చని, వారికి ఎకరాకు 60 రూపాయల చొప్పున ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందని వివరించారు. షాద్ నగర్ డివిజన్ లో మూడు గ్రామపంచాయతీలను ఎంపిక చేయడం జరిగిందని, జిల్లేడు చౌదరిగూడ మండల పరిధిలోని తూంపల్లి,ఫరూక్ నగర్ మండల పరిధిలోని సూర్యారావు గూడ, కేశంపేట మండలంలోని చింతకుంటపల్లి గ్రామాలను రీ సర్వే కోసం ఎంపిక చేసినట్లు వివరించారు. విడతలవారీగా రంగారెడ్డి జిల్లాలో ఉన్న 611 గ్రామపంచాయతీలో సర్వేలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.22 ఏ భూములను సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు తెలిపారు. 22ఖ, భూభారతిలో ఉన్న సమస్యలనుపరిష్కరించుకునేందుకు రైతులు నేరుగా అధికారులను మాత్రమే సంప్రదించాలని మధ్యవర్తులను సంప్రదించరాదని సూచించారు. ప్రజలకు పూర్తిస్థాయిలో రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.22 ఏ పై పకడ్బందీగా రివ్యూ చేశామని తెలిపారు. సర్వేలో వస్తున్న సమస్యలను పరిష్కరించేందుకే డివిజన్ స్థాయి రెవెన్యూ అధికారులతో రివ్యూ సమావేశం ఏర్పాటు చేసినట్లు వివరించారు. అసైన్డ్ భూములు ఎవరైనా కొనుగోలు చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.
రేడియల్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నిబంధనల మేరకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని వివరించారు.ఈ డివిజన్లో కేవలం 5 ఎకరాలు మాత్రమే పెండింగ్ లో ఉందని, త్వరలోనే పరిష్కరించి నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని వివరించారు. 22ఖ లో కోర్టు వివాదంలో ఉన్న భూములను పెట్టలేదని వివరించారు. ప్రజలు ఎలాంటి అపోహలకు పోకుండా సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ఆర్డిఓ సరిత,తాసిల్దార్ నాగయ్య తో పాటు వివిధ మండలాల తాసిల్దార్ లు,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## మహాదేవపురంలో మహానేత వైఎస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డ 17వ వర్ధంతిని పురస్కరించుకుని 277వ డివిజన్ మహాదేవపురంలో వైఎస్సార్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, పేదలు,రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ చూపిన మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు మరింత సేవ చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరంలో కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని,వైద్య సిబ్బందితో మాట్లాడి శిబిరం నిర్వహణను పరిశీలించారు. ప్రజలు ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంట శివరెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి,ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి,మైనారిటీ అధ్యక్షులు షఫీ, అఫ్జల్,అజామ్, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్,రాష్ట్ర మాజీ జనరల్ సెక్రటరీ రఫియా బేగం,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,పార్టీ కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కె.వి.ఆర్ వ్యాలీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 296వ డివిజన్ దుండిగల్ పరిధిలోని కెవిఆర్ వ్యాలీ కాలనీ లో సీసీ రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు.సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసి)నిధుల ద్వారా రూ.28 లక్షలు మంజూరు చేయించి, నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కొలన్ హన్మంత్ రెడ్డి ని శాలువాతో సత్కరించి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్,అలాగే ఎస్సీసెల్ అధ్యక్షులు చెవిటి శ్రీనివాస్, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర మాజీ జనరల్ సెక్రటరీ రఫియా బేగం, డివిజన్ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి,మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మనోజ్ రెడ్డి, మహేందర్ యాదవ్,కావలి శశికుమార్, పద్మారావు, ఆలేటి శ్రీనివాస్, మల్లంపేట్ ప్రకాష్,తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## లింగందానలో రెండవ హైమాక్స్ లైట్ ని ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..



**కేశంపేట,(ప్రజావినికిడి):**
కేశంపేట మండలం లింగందాన గ్రామంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన రెండువ హైమాక్స్ లైట్లను గ్రామస్తుల సమక్షంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రారంభించారు.గత మూడు నెలల క్రితం లింగందన గ్రామంలో హైమాక్స్ లైట్ ప్రారంభించిన సందర్భంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని మరొక హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ నాగిల్ల వెంకట్ అలాగే గ్రామస్తులు కోరగా రెండో లైట్ ని ఏర్పాటు చేయిస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లింగందాన సర్పంచ్ నాగిల్ల వెంకట్,కౌన్సిలర్ రఘునాథ్ యాదవ్, కేశంపేట సర్పంచ్ బుజ్జం సంతోష శ్రీశైలం యాదవ్,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,సుందరపూర్ సర్పంచ్ భారతి రవీందర్,తూర్పుగడ్డ తండ సర్పంచ్ థౌర్య నాయక్,తోమిదిరేకుల కంటెస్టెడ్ సర్పంచ్ రామ్ రెడ్డి,భైర్కాన్ పల్లి సర్పంచ్ తనయుడు శివ యాదవ్,మాజీ సర్పంచులు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,శేఖర్ పంతులు,యారం శేఖర్ రెడ్డి,ఆంజనేయులు యాదవ్,క్రిష్ణయ్యసీనియర్ నాయకులు సుదర్శన్ గుప్త,ఉపసర్పంచులు లావణ్య తిరుపతి రెడ్డి,తండ్రా నరేందర్ రెడ్డి, రాజు నాయక్,నాయకులు బద్రు నాయక్,నాగరాజు,పల్లటి క్రిష్ణయ్య,జగన్ రెడ్డి, మల్లేష్,తుకారాం,మురళి,క్రిష్ణ, సాయిరాం,అబిశ్రీను,సినయ్య అబ్బీ రవి అనిల్ రాజు,యాదగిరి, శ్రీనివాస్,శశి, శేఖర్,లింగదాన వార్డు సభ్యులు,గ్రామస్థులు మండల బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎస్ఐ తేజశ్రీని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజావినికిడి దినపత్రిక రిపోర్టర్ శ్వేత యాదవ్



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన తేజశ్రీని నిప్రజావినికిడి దినపత్రిక రిపోర్టర్ శ్వేత యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రిపోర్టర్ శ్వేత యాదవ్ ఎస్ఐ తేజశ్రీకి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు. షాద్‌నగర్ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటుముఖ్యంగా మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని, ప్రజలు తమ సమస్యలను ఎలాంటి భయాందోళనలు లేకుండా పోలీసులను సంప్రదించాలని ఆమె సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు నూతన ఎస్ఐ తేజశ్రీ కృషి చేయాలని ఈ సందర్భంగా శ్వేత యాదవ్ పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ నేతలు రోడ్లపై ధర్నాలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

### పదేళ్ల పాలనలో అనేక స్కామ్‌లు

**దళితులకు మూడెకరాల భూమి,దళితుడిని రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేస్తా అని చెప్పిన కెసిఆర్ ఎందుకు చేయలేదు. - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**షాద్‌నగర్,(ప్రజావినికిడి):**
దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు.
ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఎన్ని ధర్నాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక అక్రమాలు, అవినీతి ఆరోపణలు ఎదురయ్యాయనిమైనింగ్,వైన్స్ తదితర అంశాల్లో పెద్ద ఎత్తున స్కామ్‌లు జరిగాయని విమర్శించారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పిన కేసీఆర్..ఆ హామీని ఎందుకు నెరవేర్చలేదు.? అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. దళిత కుటుంబాలకు మూడెకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం,వాస్తవంగా ఎంతమంది దళితులకు మూడెకరాల భూమి ఇచ్చిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు ఆందోళనలకు దిగుతున్నారని అన్నారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని,రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వ్యాఖ్యానించారు

# శ్రీశైలం గంగా సధన్ లో నిభందనలకు తూట్లు..

సర్వీసు రిమూవ్ అయిన వ్యక్తి గత కొన్ని రోజులుగా ఒకే రూములో రెంటుకు ఉంటున్న వైనం..
మొన్న వడ్డెర సత్రంలో ఇలాగే 27 రోజులు రెంటు కట్టి ఆత్మహత్య చేసుకున్న ఐదుమంది వ్యక్తులు..
ఒకే ఫ్యామిలీ కేవలం 48 గంటలు మించి వసతి గదిలో ఉండకుడదు అంటూ వివరణ ఇచ్చిన అధికారులు ఈఓ శ్రీనివాసరావు..
ఇప్పుడు గంగాసధన్ లో సర్వీసు రిమూవ్ అయిన వ్యక్తి ఎనిమిది రోజులుగ ఒకే రూములో ఉంటున్న పట్టించుకోని అధికారులు..
సర్వీసు రిము అయిన వ్యక్తి రూములో జరగరానిది ఏదైన జరిగితే భాద్యత ఎవరిది.?








**శ్రీశైలం, (ప్రజావినికిడి):**
శ్రీశైలం దేవస్థానంలో కొందరు అధికారులు నిభందనలకు తూట్లు పొడుస్తున్నారనే ఆరోపణలు భక్తుల నుండి వెల్లువెత్తుతున్నాయి. గత వారం రోజులుగా గంగా సధన్ వసతి గదిలో ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తి వసతి గదికి అద్దె చెల్లిస్తూ ఒకే రూములో ఉంటున్న మాజి ఉద్యోగి దేవస్థానంలో భద్రతాధికారిగా విధులు నిర్వహిస్తూ వివాదాలకు తావిచ్చారనే ఆరోపణలతో ఆ అధికారిని విధుల నుంచి శాశ్వతంగా తప్పిస్తూ సర్వీసు రిము చేస్తూ దేవస్థానం అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు అతను వినియోగించే ప్రత్యేక వాహనం దేవస్థానం స్వాదీనం చేసుకుంది అయిన కూడ ఆ మాజి ఉద్వోగి దేవస్థానం వసతి గది అయిన గంగా సధన్ లో గత కొన్ని రోజులుగా వసతి గదిని ఖాలి చేయకుండా ఉంటూన్నారనే విమర్శలు వస్తున్నాయి. దేవస్థానం నిభందనలు ప్రకారం 48 గంటలకంటే ఎక్కువ ఎవరు అద్దెకు ఉండకుడదు అద్దెకు ఇవ్వకుడదు అటువంటి నిభందనలు కొందరు అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహారించడంపై మాజి ఉద్యోగికి దేవస్థానంలోని కొందరు ఉద్యోగులకు అంతర్గతంగా లావాదేవీలు ఉన్నాయా.? అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. మాజి ఉద్యోగికి ఇన్ని రోజులు అద్దెకు ఒకే రూము ఎలా ఇచ్చారు అనే ప్రశ్నలు భక్తులులలో వ్యక్తమవుతుంది. ఆ మజి ఉద్యోగి ఉంటున్న వసతి గదిలో జరగరానిది ఎదైన జరిగితే బాద్యులు ఎవరనేదే మిలియన్ డాలర్ల ప్రశ్న ఎదైన జరగరానిది జరిగితే అటు దేవస్థానానికి ఇటు ట్రస్ట్ బోర్డు కు చెడ్డపేరు వచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయనీ భక్తులు ఆరోపిస్తున్నారు.

**గత వారంలో దేవస్థానం నిభందనలు పాటించని వడ్డె రాజుల సత్రం ఐదుమంతి రూములోనే ఆత్మహత్య**

గత వారంలో శ్రీశైలం దేవస్థానం పరిధిలో నిర్వహిస్తున్న వడ్డెరాజుల సత్రంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదు మంది వ్యక్తులు ఉరి వేసుకుని వసతి గదిలో ఆత్మహత్య చేసుకున్న ఘటన అందరిని కలచివేసింది. వడ్డెరాజుల సత్రం యాజమాన్యం దేవస్థానం నిబంధనలు తుంగలో తొక్కి ఏకంగా ఒకే కుటుంబానికి సుమారు 27 రోజులు అద్దెకు ఇచ్చి ఐదుమంది వ్యక్తుల మరణానికి కారకులు అయినారనే ఆరోపణలు వచ్చాయి. ఎందుకంటే శ్రీశైలం దేవస్థానం పరిధిలో దేవస్థానం నిభందనలు ప్రకారం 48 గంటలు మించి ఎవరికి వసతి గది అద్దెకు ఇవ్వకుడదు అనే నిభందనలు ఉన్నాయి. కేవలం అద్దె కోసం కక్రుత్తిపడి ఐదుమంది మరణానికి కారకులైయ్యారనే విమర్శలు వెల్లు వెత్తాయి. అది మరవకముందే దేవస్థానం అధికారులు అప్రమత్తంగా ఉండాలని భక్తులు కోరుతున్నారు. అదే విధంగా ప్రస్తుతం శ్రీశైలం దేవస్థానంలో సర్వీసు రిము అయిన మాజి ఉద్యోగి భద్రతా అధికారి గంగా సధన్ లో గత కొన్ని రోజులుగ వసతి గదిని ఖాలి చేయకుండా ఉండటం శ్రీశైలంలో హాట్ టాపిక్ గా మారింది. దేవస్థానం కార్యనిర్వహణాధికారి మొన్న జరిగిన సంఘటనలో భక్తులకు వివరణ ఇచ్చిన సందర్భంలో ఎవరైన కాని 48 గంటలు మించి దేవస్థానం అతిది గృహంలో ఉండకుడదు అలానే దేవస్థానం సిబ్బంది కూడ 48 గంటలు మించి వసతి గదులను అద్దెకు ఇవ్వకుడదు అంటు మీడియాకు వివరించారు. అటువంటి సందర్భంలో సర్వీసు రిము అయిన మాజి ఉద్యోగి గంగా సధన్ లో కొన్ని రోజులుగా అద్దె చెల్లిస్తూ ఒకే రూమ్ లో దేవస్థానం నిభందనలకు విరుద్దంగా ఉంటున్నారనే విర్శలు వెల్లువెత్తాయి. ఇప్పటికైన దేవస్థానం అధికారులు అప్రమత్తమై ఎదైన జరగరాని సంఘటన జరగకముందే చర్యలు తీసుకోవాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి..

### కాంగ్రెస్ బాకీ కార్డు తో బీఆర్ఎస్ నిరసన





**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**
ఈ కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డు కార్యక్రమం నిర్వహించారు.
ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో సరూర్‌నగర్ స్టేడియం నుంచి కొత్తపేట వరకు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం వివిధ వర్గాల ప్రజలకు ఎంత బకాయి ఉందో వివరిస్తూ భారీ ఫ్లెక్సీలను ప్రదర్శించారు.
ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యంగా ప్రభుత్వం అమలు చేయాల్సిన హామీలను ఈ విధంగా పేర్కొన్నారు..

1. మహిళలకు: నెలకు ₹2,500 చొప్పున 33 నెలలకు ₹82,500 బకాయి.
2. వృద్ధులు, బీడీ కార్మికులకు: నెలకు 4,000 పెన్షన్ చొప్పున 66,000 బకాయి.
3. దివ్యాంగులకు: నెలకు 6,000 పెన్షన్ చొప్పున 66,000 బకాయి.
4. కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్: ఆడబిడ్డల వివాహాలకు తులం బంగారం బకాయి.
5. విద్యార్థులకు: ఎన్నికల హామీలో పేర్కొన్న స్కూటీలు బకాయి.
6. ఫీజు రీయింబర్స్‌మెంట్: కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలుగా 12,000 కోట్లు బకాయి.
7. రైతు భరోసా / రుణమాఫీ: 4 ఎకరాల రైతుకు రైతు భరోసా కింద 1,02,000, రుణమాఫీ కింద 2,00,000 బకాయి అని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు
8. వరి పంటకు 500 బోనస్: ప్రతి ఎకరాకు ₹12,500, ప్రతి పంటకు 75,000 బకాయి అని తెలిపారు.
9. రైతు కూలీలకు: ఉపాధి హామీ పథకం కింద సంవత్సరానికి 12,000 చొప్పున, రెండు నెలలకు 24,000 బకాయి అని పేర్కొన్నారు
10. నిరుద్యోగులకు: 2 లక్షల ఉద్యోగాలు మరియు 33 నెలలకు నిరుద్యోగ భృతి కింద 1,32,000 బకాయి అని తెలిపారు.
11. విద్యా భరోసా కార్డు: విద్యార్థులకు 5,00,000 బకాయి అని పేర్కొన్నారు
12. ఆటో కార్మికులకు: సంవత్సరానికి ₹12,000 చొప్పున, రెండు నెలలకు ₹24,000 బకాయి అని తెలిపారు.

కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు.. సుధీర్ రెడ్డి
అనంతరం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. రాబోయే రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికార పీఠాన్ని దక్కించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.
అబద్ధపు మాటలతో అధికారంలోకి వచ్చి,ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని సుధీర్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని పలువురు మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, మహిళలు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో పవన్ కల్యాణ్ బర్త్‌డే వేడుకలు..

### సందడి చేసిన సాయి దుర్గా తేజ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 2:(ప్రజావినికిడి):**
జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రముఖ సినీ నటుడు, పవన్ మేనల్లుడు సాయి దుర్గా తేజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అభిమానులు, జనసేన కార్యకర్తల మధ్య ఆయన ఈ సంబరాల్లో పాల్గొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని గోపాల్ నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాయి దుర్గా తేజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి చిన్నారులతో కలిసి ఆయన పుట్టినరోజు కేక్ కట్ చేశారు. అనంతరం పవన్ కల్యాణ్‌కు తన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో అభిమానులు, జనసేన మద్దతుదారులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గొల్లగుప్పలో క్లోరోక్విన్ మాత్రలు వేసుకుని బాలిక మృతి, పలువురికి అస్వస్థత

### గొల్లగుప్ప ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్.. సమగ్ర విచారణకు ఆదేశం



**పోలవరం (ప్రజావినికిడి):**
పోలవరం జిల్లా, ఏటపాక మండలం గొల్లగుప్ప గ్రామంలో క్లోరోక్విన్ మాత్రలు వేసుకున్న అనంతరం ఏడేళ్ల బాలిక మృతి చెందడం, పలువురు అస్వస్థతకు గురికావడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై తక్షణమే సమగ్ర విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు. బాధితులందరికీ అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని ఆయన స్పష్టం చేశారు.
ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్‌తో ముఖ్యమంత్రి ఈ ఘటనపై సమీక్ష నిర్వహించారు. మలేరియా రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామంలోని 71 మందికి క్లోరోక్విన్ మాత్రలు పంపిణీ చేయగా, వాటిని తీసుకున్న తర్వాత పలువురు అనారోగ్యం పాలయ్యారు. ఈ దురదృష్టకర ఘటనలో జమున అనే ఏడేళ్ల చిన్నారి ప్రాణాలు కోల్పోయింది.
ప్రభుత్వ ఆదేశాలతో అధికార యంత్రాంగం తక్షణమే సహాయక చర్యలు చేపట్టింది. అస్వస్థతకు గురైన వారిలో 29 మందిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి, మరో 24 మందిని లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గ్రామంలో అత్యవసర వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి తొమ్మిది మంది సభ్యులతో కూడిన ప్రత్యేక వైద్య బృందం ఇప్పటికే గ్రామానికి చేరుకోగా, విజయవాడ, రాజమండ్రి నుంచి మరిన్ని బృందాలు బయలుదేరాయి.
ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు మరణించారంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని, కేవలం ఒక బాలిక మాత్రమే మృతి చెందిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్యం నిలకడగా ఉందని, జిల్లా యంత్రాంగం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తోందని వారు వెల్లడించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఉగ్రవాదంపై పాక్‌కు మరోమారు హెచ్చరిక !



**సెప్టెంబర్ 2(ప్రజావినికిడి):**
సింధుజలాలపై గొంతు చించుకున్న పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఉగ్రవాదంపై ఒక్కమాటా మాట్లాడ లేదు. రాజకీయాలకు నదీజలాలను వాడుకోవడాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ. సింధూజలాలు ఆపడం వల్ల పాక్‌లో రైతులు,ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఏకరువు పెట్టారు. ఆపరేషన్ సిందూర్ తరవాత భారత్ సిందూ జలాలను పాక్‌కు నిలిపివేయడంపై కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ సదస్సులో ప్రస్తావించారు. అయితే తమదేశం ఉగ్రవాదనికి మద్దతు ఇవ్వదని ఒక్కమాటా చెప్పలేదు. అయితే ఇదే సందర్భంలో మోడీ పాక్‌పై ఎదురుదాడి చేశారు. ప్రధాని మోడీ ఉగ్రవాదంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా ఉపయోగించే దేశాలు, ఉగ్రవాదులకు ఆశ్రయం, మద్దతు ఇచ్చే దేశాలకు అంతర్జాతీయ సమాజం గట్టి సందేశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదం ఎప్పటికీ వ్యూహాత్మక ఆస్తి కాదు అని మోడీ స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సమక్షంలోనే చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఓ రకంగా షెహబాజ్‌కు ఇది ఓ హెచ్చరికల లాంటిది. ఎస్‌సీవో దేశాధినేతలను ఉద్దేశించి మోడీ మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని తమ విధానాలను అమలు చేసేందుకు సాధనంగా ఉపయోగించే దేశాలను ఉపేక్షించకూడదన్నారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడం, వారికి మద్దతు ఇవ్వడం వంటి చర్యలకు పాల్పడే దేశాలకు అంతర్జాతీయ సమాజం నుంచి గట్టి హెచ్చరిక వెళ్లాలని అన్నారు. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు లేదనే విషయాన్ని మనమంతా ఒకే గొంతుతో చెప్పాలి. ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా ఉపయోగించే దేశాలు, ఉగ్రవాదులకు ఆశ్రయం, మద్దతు ఇచ్చే దేశాలకు ఉగ్రవాదం వ్యూహాత్మక ఆస్తి కాదనే బలమైన సందేశం ఇవ్వాలని మోడీ పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికపై మోడీ భారత్ గళాన్ని గట్టిగా వినిపించారు. ఇది ఓ రకంగా చెప్పాలంటే హెహబాజ్‌కు సూటిగా తగిలివుంటుంది.

ఉగ్రవాదానికి సంబంధించిన మొత్తం వ్యవస్థను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోడీ అన్నారు. ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడం, ఉగ్రవాదుల నియామకం, తీవ్రవాద భావజాలం వైపు మళ్లించడం, వారికి సురక్షిత స్థావరాలు కల్పించడం వంటి అన్ని అంశాలపై దేశాలు కలిసి పనిచేయాలని సూచించారు. 2025లో జరిగిన ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో మోడీ తాజా వ్యాఖ్యలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్.. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని సైనిక చర్య చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉగ్రవాదంపై భారత్ వైఖరిని మోడీ మరోసారి స్పష్టం చేశారు. మౌలిక వసతుల అభివృద్ధి ప్రాజెక్టుల్లో దేశాల మధ్య సహకారం అవసరమని మోడీ అన్నారు. అయితే ఇలాంటి ప్రాజెక్టులు ఇతర దేశాల సార్వభౌమ భూభాగాన్ని గౌరవించేలా ఉండాలని స్పష్టం చేశారు. బిష్కెక్‌లో జరిగిన ఈ సమావేశానికి మోడీ, షెహబాజ్ షరీఫ్‌తో పాటు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో, కజకిస్థాన్ అధ్యక్షుడు కాసిమ్-జోమార్ట్ టోకయేవ్, ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్, తజికిస్థాన్ అధ్యక్షుడు ఎమోమాలి రహ్మాన్ తదితరులు హాజరయ్యారు.పరస్పర విశ్వాసం, స్నేహం, పొరుగు దేశాలతో సత్సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు వివిధ రంగాల్లో పరస్పర ప్రయోజనకరమైన సహకారాన్ని ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యాలు. 2001లో చైనా, రష్యా, కజకిస్థాన్, కిర్గిజిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్ దేశాలతో ఈ సంస్థ ఏర్పడింది. 2017లో భారత్, పాకిస్థాన్ పూర్తిస్థాయి సభ్యదేశాలుగా చేరాయి. 2023లో ఇరాన్, 2024లో బెలారస్ సభ్యదేశాలుగా చేరాయి.

ఈ సదస్సు ద్వారా భారత్ ఎప్పటికప్పుడు ఉగ్రవాదంపై హెచ్చరిస్తూనే ఉంది. ఉగ్రవాదం ప్రపంచాన్ని తుడిచిపెట్టే మహమ్మారి అని కూడా హెచ్చరించారు. పాక్ ఇలాంటి నీతలకు లొంగి వైఖరి మార్చుకుంటుందని అనుకోవడం పొరపాటు. అక్కడ ఉగ్రవాదులు ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నారు. అందువల్ల పాక్‌ను ఎన్నిసార్లు హెచ్చరించినా మార్పు రాదు.

# నేపాల్‌లో మళ్లీ వర్షాలు

## ఉప్పొంగుతున్న మూడు ప్రధాన నదులు

**ఖాట్మాండ్ సెప్టెంబర్ 2(ప్రజావినికిడి):**
నేపాల్‌కు మరోసారి వరద ముప్పు పొంచి ఉంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా మూడు ప్రధాన నదులలో నీటి మట్టాలు డేంజర్ మార్క్‌ను దాటాయి. నేపాల్ వరద అంచనా విభాగం వెల్లడించిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం 6 గంటల సమయంలో సున్ కోషి, బుధి గండకి, మహాకాళి నదులలో నీటి మట్టాలు హెచ్చరిక స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. దీంతో మధ్య, పశ్చిమ, తూర్పు ప్రాంతాల ప్రజలకు అధికారులు వరద హెచ్చరికలు జారీ చేశారు.లామ్‌జంగ్ జిల్లాలోని మార్స్యాంగ్డి నదిలో కూడా నీటి మట్టం మంగళవారం అర్ధరాత్రి డేంజర్ మార్క్ దాటిందని అధికారులు వెల్లడించారు. ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ సూచించింది. దేశంలోని అనేక ప్రాంతాల్లో నిరంతరం వర్షాలు కురుస్తుండడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. బుధవారం నాటికి నేపాల్, టిబెట్‌లలో కలిపి మరణాల సంఖ్య 1,130కి పెరిగింది. ఇప్పటి వరకు 1,113 మృతదేహాలకు పోస్ట్‌మార్టం.. చట్టపరమైన గుర్తింపు ప్రక్రియలు పూర్తయ్యాయని అధికారులు వెల్లడించారు. 95 మృతదేహాలను బంధువులకు అప్పగించామన్నారు. గుర్తింపులేని 911 మృతదేహాల వివరాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశామన్నారు. ఇప్పటి వరకు 6,541 మందిని రక్షించగా..4,858 మంది గల్లంతయ్యారు. 7,912 మంది సిబ్బంది గాలింపు చర్యల్లో పాల్గొంటున్నారు.

# రాష్ట్రపతితో నితిన్ నబిన్ భేటీ

**న్యూఢిల్లీ సెప్టెంబర్ 2(ప్రజావినికిడి):**



రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ భేటీ అయ్యారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించినట్లు సమాచారం. ఇటీవల బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్ మర్యాద పూర్వకంగా రాష్ట్రపతిని కలిసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలను నితిన్ నబిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈరోజు నేను గౌరవనీయ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారిని మర్యాదపూర్వకంగా కలిశాను. యన సౌమ్య స్వభావం, దేశానికి చేసిన అచంచలమైన సేవ మనకు ఎంతో నేర్పుతాయి. ఆయన మార్గదర్శనం మన దేశం, సమాజం యొక్క ఉన్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేయడానికి మనకు నూతన శక్తిని, స్ఫూర్తిని ఇస్తుంది.' అని నితిన్ నబిన్ రాసుకొచ్చారు.

# ఆర్మీ రెజిమెంట్‌లో ఆయుధాల చోరీ

## రంగంలోకి దిగిన మిలిటరీ ఇంటిలిజెన్స్

**హైదరాబాద్, సెప్టెంబర్ 2 (ప్రజావినికిడి):**
సికింద్రాబాద్ బొల్లారం ప్రాంతంలోని 20 మద్రాస్ ఆర్మీ రెజిమెంట్‌లో ఆయుధాల చోరీ ఘటనపై దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. ఆర్మీ అంతర్గత విచారణతో పాటు హైదరాబాద్ పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. తాజాగా కేంద్ర మిలటరీ ఇంటెలిజెన్స్ కూడా రంగంలోకి దిగింది. ఆయుధాల చోరీ వెనుక బయటి వ్యక్తులతో పాటు లోపలి వ్యక్తుల ప్రమేయం ఉందా అనే కోణంలో విచారణ సాగుతోంది. ఆగస్టు 30 రాత్రి నుంచి 31వ తేదీ తెల్లవారుజాము మధ్య చోరీ జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఆర్మరీలోని ఆయుధాల పె÷-టటెల తాళాలు పగులగొట్టి ఒక ఇన్సాస్ రైఫిల్, నాలుగు ఏకే-47లు, ఆరు పిస్టళ్లు సహా మొత్తం 12 ఆయుధాలను అపహరించినట్లు సమాచారం. వీటితో పాటు 21 మ్యాగజైన్లు, 1,912 రౌండ్ల తూటాలు,



నైట్ విజన్ బైనాక్యులర్ కూడా చోరీకి గురైనట్లు తెలుస్తోంది. కట్టుదిట్ట మైన భద్రత ఉండే సైనిక స్థావరంలోకి ప్రవేశించి ఆయుధాగారాన్ని గుర్తించడం, తాళాలు పగులగొట్టి ఇంత పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని తరలించడం సాధారణ దొంగలకు సాధ్యం కాదని పోలీసులు అనుమానిస్తున్నారు. దీంతో ఇది 'ఇంటి దొంగల' పనే అయి ఉండొచ్చన్న కోణంలో మల్కాజిగిరి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సెక్యూరిటీ ఎ÷-లాన్, ఆయుధాల నిల్వ ప్రాంతాలపై అవగాహన ఉన్న వ్యక్తుల సహకారం ఉందా అనే అంశాన్ని పరిశీలిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. మిల్కా సింగ్ గ్రౌండ్ సమీపంలోని కెమెరాల్లో తెల్లవారుజామున 3.48 గంటలకు ఓ అనుమానాస్పద బైక్ కనిపించినట్లు సమాచారం. ఆ బైక్‌కు చోరీతో సంబంధం ఉందా అనే కోణంలో ఆరా తీస్తున్నారు. డాగ్ స్క్వాడ్ ఆధారంగా ఓ అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. రెజిమెంట్ ప్రహరీ సమీపంలో ఓ మ్యాగజైన్ కూడా లభించింది. ఇప్పటికే సుమారు 12 మంది అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. సిబ్బంది ప్రమేయం, సంఘవిద్రోహ శక్తుల కుట్ర తదితర కోణాల్లోనూ దర్యాప్తు కొనసాగుతోంది. ఆయుధాల రికవరీతో పాటు భద్రతా వైఫల్యాలపై ఆర్మీ అధికారులు విచారణ జరుపుతున్నారు.

# గొల్లగుప్పలో మలేరియాతో బాలిక మృతి

## గ్రామస్థులందరికీ ఆరోగ్య పరీక్షలు చేయండి

## అధికారులకు డిప్యూటి సిఎం పవన్ ఆదేశం

**అమరావతి సెప్టెంబర్ 2(ప్రజావినికిడి):**



పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగుప్పలోని గ్రామస్తులందరికీ తక్షణం వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. గ్రామస్తులకు పంపిణీ చేసిన మలేరియా మందులను ల్యాబ్‌కు పంపాలని సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్‌కు ఆయన ఫోన్ చేసి.. బాలిక (7) మృతి ఘటనపై ఆరా తీశారు. అలాగే ఈ ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెండో తరగతి చదువుతున్న బాలిక మృతిపై ఆయన విచారం వ్యక్తం చేశారు. బాలిక కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామంలో ప్రత్యేక వైద్య బృందంతో పర్యవేక్షణ కొనసాగుతోందని డిప్యూటీ సీఎంకు జిల్లా కలెక్టర్ వివరించారు. మలేరియా నివారణ కోసం మాత్రలు తీసుకున్న 53 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో పలువురు అనారోగ్యం బారిన పడ్డారు. దీంతో తెలంగాణలోని భద్రాచలంతోపాటు లక్ష్మీపురంలో వారంతా చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. అలాగే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని అదేశించిన సంగతి తెలిసిందే.గొల్లగుప్పలో 74 మందికి మలేరియా నివారణ కోసం క్లోరోక్విన్ ట్యాబెట్లు పంపిణీ చేశారు. వీటి వల్ల పలువురు అస్వస్థతకు గురయ్యారు.విద్యార్థి జమున (7) మృతి చెందిన సంగతి తెలిసిందే.

# ముద్ర లోన్ అప్రూవ్డ్ మెసేజ్‌లా?

**జాగ్రత్త, ఇది కొత్త మోసం!**

**ముద్ర లోన్ మంజూరైందంటూ వచ్చే వాట్సాప్ మెసేజ్‌లు నకిలీవి**

**ఇవి మోసగాళ్లు పంపుతున్నాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టీకరణ**

**ఆధార్, పాన్ వివరాలు ఎవరికీ పంపవద్దని ప్రజలకు సూచన**

**అధికారికంగా బ్యాంకుల్లోనే ముద్ర లోన్లకు దరఖాస్తు చేసుకోవాలని సూచన**

**ముద్ర సంస్థ నేరుగా ప్రజలకు రుణాలు ఇవ్వదని వెల్లడి**




**సెప్టెంబర్ 2 (ప్రజావినికిడి):**
ప్రధానమంత్రి ముద్ర యోజన (పీఎంఎంవై) కింద రుణం మంజూరైందంటూ వాట్సాప్ వేదికగా సర్క్యులేట్ అవుతున్న నకిలీ సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం ప్రజలను హెచ్చరించింది. కొందరు దుండగులు ఇటువంటి సందేశాల ద్వారా ప్రజల నుంచి ఆధార్, పాన్ కార్డ్, బ్యాంకు ఖాతా వివరాలను సేకరించి ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పష్టం చేసింది. "మీ ముద్ర లోన్ దరఖాస్తు ఆమోదించబడింది" అంటూ వచ్చే సందేశాలు పూర్తిగా నకిలీవని, ప్రభుత్వం ఇటువంటి సమాచారాన్ని వాట్సాప్ లేదా ఇతర సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా పంపించదని కేంద్రం స్పష్టం చేసింది. ముద్ర అనేది బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలకు పునఃరుణసహాయం (రీఫైనాన్స్) అందించే సంస్థ మాత్రమేనని, వ్యక్తులకు లేదా వ్యాపారా సంస్థలకు నేరుగా రుణాలు మంజూరు చేయదని వివరించింది. ముద్ర రుణాల మంజూరు కోసం ఎటువంటి ఏజెంట్లు లేదా మధ్యవర్తులు లేరని ప్రభుత్వం తేల్చి చెప్పింది. అర్హులైన వారు నేరుగా సమీపంలోని బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్‌బీఎఫ్‌సీ), లేదా మైక్రో ఫైనాన్స్ సంస్థలను (ఎంఎఫ్‌ఐ) సంప్రదించి రుణం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అదేవిధంగా, అధికారిక 'ఉద్యమమిత్ర' పోర్టల్ (udyamimitra.in) ద్వారా కూడా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే సౌకర్యం ఉందని తెలిపింది. ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఎటువంటి అనుమానాస్పద సందేశాలు వచ్చినా, వాటిని ఝఱ్‌ఎష్ట్రవఎవి.జూఱవి.ౖశీజ.ఱఅ పోర్టల్‌కు పంపి వాస్తవాలను నిర్ధారించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

# స్థానిక ఎన్నికల్లో ఉనికి కోసం ఆరాటం

## జగన్‌పై మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి విమర్శలు

**కర్నూలు సెప్టెంబర్ 2(ప్రజావినికిడి):**



వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి కోసం గొడ్డలి పార్టీ ఆరాట పడుతోందని విమర్శించారు. వైసీపీ ఏ రోజు ప్రజల సమస్యలపై ఎందుకు స్పందించ లేదని ప్రశ్నించారు. బుధవారం కర్నూలు జిల్లాల్లో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు ముందస్తు ఆలోచనతో ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా చూస్తున్నారని పేర్కొన్నారు. జగన్ హయాంలోని ఐదేళ్లలో ప్రజా సంక్షేమం కోసం ఏమి చేశారో చెప్పే దమ్ము ఉందా అని బీసీ జనార్దన్ రెడ్డి నిలదీశారు. సీఎం చంద్రబాబు దూరదృష్టి తో పట్టిసీమను పూర్తి చేసి ఆదుకున్నారని తెలిపారు. పులివెందులకు కూడా నీరు ఇచ్చిన ఘనత చంద్రబాబుదని చెప్పుకొచ్చారు. 36 నీటి ప్రాధాన్య ప్రాజెక్టులకు నీరు ఇస్తున్నామని వెల్లడించారు. ఏపీలో డ్రిప్ ఇరిగేషన్ లేకుండా చేసింది జగన్ మోహన్ రెడ్డినే అని విమర్శించారు. వైసీపీ నేతలు దొంగ దీక్షలు, ధర్నాలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మంత్రి అన్నారు. ప్రజలకు, రైతులకు ఏ విధంగా నీరు ఇవ్వాలో అధికారులతో తాము సమీక్షలు చేస్తున్నామని తెలిపారు. తలకిందులు చేసిన కూడా గొడ్డలి పార్టీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదన్నారు. కేసీ కెనాల్‌కు నీరు ఎప్పుడు విడుదల చేస్తామో త్వరలోనే వెల్లడిస్తామని చెప్పారు. వైసీపీ లాగా సెట్టింగ్‌లు వేసి తాము డ్రామాలు చేయమని బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు.

# కృష్ణదేవరాయలుగా కిచ్చా సుదీప్

కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ఆయన నటిస్తున్న తాజా చారిత్రాత్మక చిత్రం 'దేవరాయ'టైటిల్ పోస్టర్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో సుదీప్ ప్రసిద్ధ చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల పాత్రలో కనిపించనున్నారు. 'కన్నడ రాజ్య రామ రమణ.. మూడు రాయరా గండ.. ఆంధ్ర భోజ.. శ్రీకృష్ణదేవరాయ' అనే పవర్‌ఫుల్ బిరుదులతో ఈ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ చిత్రంలో సుదీప్ కిచ్చా 'దేవరాయ'గా వెండితెరపై అలరించనున్నారు. ఈ పాన్-ఇండియా మూవీని అత్యంత భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తుండగా, సినిమాను 2027 డిసెంబర్‌లో థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. సుదీప్ పుట్టినరోజు కానుకగా విడుదలైన ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు.




# ఓటిటిలోకి పళ్ల బురుసు

సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం పళ్ళబురుసు. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మిశ్రమ స్పందనలకు పరిమితమైంది. ఇప్పుడీ సినిమా నెలరోజుల్లోపే సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ఉదయ్ చౌహాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా తెలంగాణ గ్రామీణ కథగా రూపొందింది. కథేంటంటే..: తెలంగాణలోని ఓ పల్లెటూరిలో ఉండే ఒంటరి వృద్ధుడు శంభు (సుధాకర్ రెడ్డి). పంటినొప్పితో ఆస్పత్రికి వెళ్లగా.. డాక్టర్ చికిత్స చేసి, కొన్ని మందులు రాసిస్తుంది. అలాగే పళ్ళ నొప్పి రాకుండా ఉండేందుకు వేపపుల్లతో కాకుండా
టూత్ బ్రష్ వాడాలని చెబుతుంది. దీంతో ఆ పళ్ళ బురుసు (టూత్ బ్రష్) కొనిమ్మని తన కొడుకు తిరుపతి (మురళీధర్ గౌడ్)ని అడుగుతాడు. కానీ, ఆ కొడుకు వ్యక్తిగత సమస్యల్లో పడి తన తండ్రి మాటని నిర్లక్ష్యం చేస్తాడు. అది శంభుకి కోపాన్ని తెప్పిస్తుంది. సరిగ్గా అదే సమయంలో అతని కొడుకు తనని ఆహ్వానించకుండా మనవరాలి పెళ్లి జరిపించడంతో అవమాన భారంతో రగిలిపోతాడు. దీంతో పళ్ళ బురుసు కొనివ్వలేదన్న సాకుతో కొడుకుపై కేసు పెట్టేందుకు పోలీస్ స్టేషన్ మెట్లెక్కుతాడు శంభు. ఇక అక్కడి నుంచి ఆ వివాదం జిల్లా కోర్టుకు చేరుతుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనేది కథ.




# సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మాజీ మేనేజర్ దిశా సాలియాన్ మృతి కేసులో బాంబే హైకోర్టు కీలక ఆదేశాలు





బాలీవుడ్ దివంగత నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మాజీ మేనేజర్ దిశా సాలియాన్ మృతి కేసులో బాంబే హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ వ్యవహారంలో నమోదైన పిటిషన్లను విచారించిన న్యాయస్థానం, దిశా సాలియాన్ అనుమానాస్పద మృతిపై కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ విచారణకు ఆదేశిస్తూ నిర్ణయం తీసుకుంది.వివరాల్లోకి వెళితే... జూన్ 2020లో ముంబైలోని మలాడ్ ప్రాంతంలో ఉన్న 14వ అంతస్తు భవనం నుంచి కిందపడి దిశా సాలియాన్ మృతి చెందారు. ఆమెది ఆత్మహత్య అని మొదట్లో పోలీసులు పేర్కొన్నప్పటికీ... ఆ తర్వాత తీవ్ర అనుమానాలు, రాజకీయ ఆరోపణలు వ్యక్తమయ్యాయి.మూడేళ్లకు పైగా కేవలం యాక్సిడెంటల్ డెత్ రిపోర్ట్ ప్రాతిపదికన మాత్రమే దర్యాప్తును కొనసాగించడం, ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంపై కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. పూర్తిస్థాయి నిష్పాక్షిక విచారణ జరిపి నిజాన్ని బయటకు తీసేందుకు కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసి సమగ్రంగా విచారించాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది.
గతంలో శివసేన (యుబిటి) నేత ఆదిత్య థాకరేపై దిశా తండ్రి సతీశ్ సాలియాన్ ఆరోపణలు చేస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరగా... సరైన ఆధారాలు లేకుండా ఎవరినీ నిందితులుగా పేర్కొనలేమని, అయితే పారదర్శక దర్యాప్తు అత్యవసరమని కోర్టు పేర్కొంది. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణానికి కొన్ని రోజుల ముందే ఈ ఘటన జరగడంతో, సీబీఐ విచారణ నిర్ణయం బాలీవుడ్ తో పాటు దేశవ్యాప్తంగా మళ్లీ తీవ్ర చర్చనీయాంశమైంది.

# రజనీ అభిమానులకు పండగ

## అక్టోబర్ 15న జైలర్-2 విడుదల




సూర్ స్టార్ రజనీకాంత్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా చిత్రం 'జైలర్ 2'. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా 'జైలర్' సాధించిన ఘన విజయం తర్వాత సీక్వెల్‌పై అంచనాలు మరింత పెరిగాయి. అయితే గత కొద్ది రోజులుగా సినిమా విడుదలపై సోషల్ మీడియాలో పలు రకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. 'జైలర్ 2'కు సంబంధించి ఇటీవల చిత్రబృందం నుంచి పెద్దగా ప్రమోషనల్ అప్‌డేట్స్ రావడం లేదు. దీంతో సినిమా అనుకున్న తేదీకి విడుదల కాకపోవచ్చనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగింది. రిలీజ్ డేట్ మారే అవకాశం ఉందంటూ అభిమానుల్లో కూడా కొంత గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా కీలక అప్‌డేట్ ఇచ్చి ఈ ప్రచారానికి చెక్ పెట్టారు. ముందుగా ప్రకటించిన తేదీ ప్రకారమే సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టం చేశారు. 2026 అక్టోబర్ 15న 'జైలర్ 2' ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని చిత్రబృందం మరోసారి స్పష్టం చేసింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు. దీంతో సినిమా వాయిదా పడుతుందనే వార్తలకు తెరపడినట్లైంది. రిలీజ్ డేట్‌పై క్లారిటీ రావడంతో రజినీకాంత్ అభిమానుల్లో సందడి మొదలైంది. దసరా సీజన్‌కు దగ్గరగా ఈ సినిమా థియేటర్లలోకి వస్తుండటంతో బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్‌పై ట్రేడ్ వర్గాల్లోనూ అంచనా మొదలైంది. ఇప్పటికే 'జైలర్ 2' నుంచి విడుదలైన 'అలా బొలేలో' పాటకు మంచి స్పందన వచ్చింది. రజినీకాంత్ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా పాటను రూపొందించడంతో అభిమానుల్లో ఉత్సాహం పెరిగింది.ఇక రిలీజ్ డేట్‌ను అధికారికంగా మరోసారి ప్రకటించిన నేపథ్యంలో ఇకపై ప్రమోషన్లను వేగవంతం చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే మరిన్ని పాటలు, టీజర్, ట్రైలర్ వంటి అప్‌డేట్స్‌తో సినిమాపై హైప్‌ను మరింత పెంచే అవకాశం ఉంది. 'జైలర్ 2'లో రజినీకాంత్‌తో పాటు భారీ తారాగణం భాగమవుతోంది. కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్, మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్, విలక్షణ నటుడు ఎస్.జే. సూర్య, బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, సీనియర్ నటి రమ్యకృష్ణ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ముఖ్యంగా ఇతర ఇండస్ట్రీలకు చెందిన ప్రముఖ స్టార్లు ఈ ప్రాజెక్టులో భాగం కావడంతో 'జైలర్ 2'పై పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తి మరింత పెరిగింది.

---------

# పరికిణీలో ఆకట్టుకుంటున్న కయాదూ లోహర్!



ఇటీవల కాలంలో హీరోయిన్లు ఒకవైపు గ్లామర్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ.. సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను పెంచుకుంటూనే.. మరొకవైపు తమ సినిమా ప్రమోషన్స్ కూడా ఇదే ఇన్‌స్టాగ్రామ్ ద్వారా చేస్తున్న విషయం తెలిసిందే. ఒకవైపు ఇంటర్వ్యూలో పాల్గొంటూ.. మరొకవైపు ఇలా గ్లామర్ తో కూడా ప్రమోషన్స్ చేస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నారు.. అలాంటి వారిలో కయాదు లోహర్ కూడా ఒకరు. 4 అందులో భాగంగానే ఇన్‌స్టాగ్రామ్ వేదికగా గత కొన్ని రోజులుగా వరుస గ్లామర్ ఫోటోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె.. నేడు సాంప్రదాయంగా లంగా వోణీలో కనిపించి అభిమానులను ఆకట్టుకుంది. గోల్డెన్ కలర్ తో డిజైన్ చేసిన ఈ లంగా వోణీలో అమ్మడి అందం రెట్టింపు అవుతోందని చెప్పవచ్చు. జడ దువ్వుకొని కింద రిబ్బన్ కట్టుకొని చాలా అందంగా కనిపించింది కయాదు లోహర్. పాలమీగడ లాంటి మేని ఛాయతో మైమరిపింప చేసింది. ముఖ్యంగా ఒకవైపు ఈమె నటిస్తున్న ది ప్యారడైజ్ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఇలా అందంగా తయారయింది అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రం ది ప్యారడైజ్. ఇదివరకే వీరి కాంబినేషన్లో దసరా సినిమా వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇక అందుకే మళ్ళీ వీరిద్దరి కాంబినేషన్లో సినిమా ప్రకటించడంతో అంచనాలు భారీగా పెరిగిపోయాయి. దీనికి తోడు వీరిద్దరి కాంబినేషన్లో వస్తున్న ది ప్యారడైజ్ మూవీ నుండి విడుదల చేసిన ప్రతి అప్డేట్ కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారుతుంది. పైగా సినిమా నుండి విడుదల చేసిన పాటలు కూడా యూట్యూబ్లో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. అలాంటి చిత్రంలో కయాదు లోహర్ హీరోయిన్గా అవకాశం అందుకుంది.





# కుటుంబానికి ఇచ్చే ప్రేమే ప్రజలకు పంచుతున్నాడు..

## నిండు నూరేళ్లు వర్ధిల్లు పవన్: చిరంజీవి



జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఆయన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో ఓ సుదీర్ఘమైన, భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. తన తమ్ముడు కుటుంబం పట్ల చూపించే ప్రేమాభిమానాలనే, తనను నమ్మిన ప్రజల పట్ల కూడా చూపిస్తాడని చిరంజీవి కొనియాడారు. ప్రేమ, విశ్వసనీయత, సంకల్పం, బాధ్యత వంటి గుణాలున్న వ్యక్తి పవన్ అని ప్రశంసించారు.
ప్రజలకు మేలు చేయాలనే తపన పవన్‌లో ప్రతిక్షణం కనిపిస్తుందని, ఈ లక్షణాలను తాను చిన్నప్పటి నుంచి గమనిస్తున్నానని చిరంజీవి పేర్కొన్నారు. ఏ పని చేపట్టినా అందులో పూర్తిగా నిమగ్నమై, ఎంతో మందికి మేలు చేయాలనే తపనతో ప్రతి అడుగు వేస్తాడని వివరించారు. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పవన్ పనితీరుపై చిరంజీవి ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు.
గ్రామాల అభివృద్ధి, గిరిజన ప్రాంతాల అభ్యున్నతి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అంకితభావంతో పనిచేస్తున్నాడని తెలిపారు. ప్రజల కనీస అవసరాలను తీరుస్తూ పాలనలో పవన్ తనదైన ప్రత్యేక ముద్ర వేస్తున్న తీరును చూసి గర్వపడుతున్నానని అన్నారు.ఏళ్ల తరబడి పరిష్కారం కాని ఎన్నో సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపుతూ, మారుమూల ప్రాంతాలకు సైతం అభివృద్ధిని తీసుకెళ్తున్న విధానం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని చిరంజీవి తన సందేశంలో పేర్కొన్నారు. తనను ఎన్నుకున్న పిఠాపురం ప్రజలకు కేవలం ఒక ప్రజాప్రతినిధిగానే కాకుండా, ఒక కుటుంబ సభ్యుడిగా అండగా నిలుస్తున్నాడని అన్నారు. "ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తాడు కల్యాణ్ బాబు" అని చిరంజీవి ఆప్యాయంగా పేర్కొన్నారు.భవిష్యత్తులో తెలుగు ప్రజలందరూ మెచ్చుకునే నాయకుడిగా తన లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. తన తమ్ముడు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వందేళ్లు జీవించాలని, మరింత శక్తితో ప్రజాసేవకు పునరంకితం కావాలని తమ ఇలవేల్పు అయిన ఆంజనేయస్వామిని ప్రార్థిస్తున్నట్లు చిరంజీవి తన సందేశాన్ని ముగించారు. అన్నయ్యగా చిరంజీవి చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613